జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | సోమవారం 9 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 18 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# ఆదాయంపై తర్జనభర్జన

- నేడు సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం
- స్వర్ణాంధ్ర 2047 విజన్, 10 సూత్రాల అమలుపై ప్రధానంగా సమీక్ష
- ఆదాయార్జన శాఖలు, కేంద్ర పథకాల పురోగతిపై చర్చ
- రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ) వృద్ధి రేటును పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు.
- వర్చువల్ విధానంలో పాల్గొననున్న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు
- 2026-27 ఆర్థిక సంవత్సర లక్ష్యాలపై సీఎం దిశానిర్దేశం

**అమరావతి**

రాష్ట్ర పాలన, అభివృద్ధి లక్ష్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. సచివాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఈ సుదీర్ఘ సమీక్ష జరగనుంది. ఈ సమావేశానికి మంత్రులు, ప్రభుత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు హాజరుకానుండగా, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్ విధానంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించి, అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రధానంగా 'స్వర్ణాంధ్ర విజన్ 2047'లో భాగంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు, పాలనలో పారదర్శకత, సామర్థ్యం పెంచేందుకు రూపొందించిన పది సూత్రాల అమలు పురోగతిపై చర్చించనున్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ) వృద్ధి రేటును పెంచేం దుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిం చనున్నారు. ఆదాయాన్ని ఆర్జించే శాఖల పనితీరు, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై కూడా ఈ సమావేశంలో సమీక్ష జరగనుంది. రాష్ట్రంలోకి వచ్చిన పెట్టుబడులు, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో చేపట్టిన ప్రాజెక్టుల పురోగతిని సీఎం విశ్లేషించనున్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా అవేర్, డేటా లేక్ వంటి వ్యవస్థల వినియోగం, పాలనలో కృత్రిమ మేధ (ఏఐ) టూల్స్, ఇతర ఆధునిక సాంకేతికతను - మిగతా 3లో



## రోదసిలోనూ గూఢచర్యం

- భారత్‌కు ఇప్పుడు ఈ సత్తా కూడా ఉంది!
- అంతరిక్షంలో నిఘా సామర్థ్యం సాధించిన భారత్
- అహ్మదాబాద్‌కు చెందిన ప్రైవేట్ సంస్థ ఆజిస్టా అరుదైన ఘనత
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఫొటో తీసిన స్వదేశీ ఉపగ్రహం
- జాతీయ భద్రత, ఉపగ్రహాల రక్షణలో ఇది కీలక ముందడుగు
- భవిష్యత్తులో బాలిస్టిక్ క్షిపణుల ట్రాకింగ్ కూడా సాధ్యం



## మార్చి 31కల్లా నక్సలిజం అంతం

- స్పష్టం చేసిన హోంమంత్రి అమిత్ షా
- వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి
- కొన్నేళ్లుగా నక్సల్స్ కార్యకలాపాలు బలహీనంగా మారాయి
- ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వ అధికారులు, భద్రతా దళాలతో ఈ సమావేశం జరిగింది

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్

- విచారణకు ఆదేశించిన సీఎం చంద్రబాబు
- దేవరపల్లి గిరిజన ఆశ్రమ హాస్టల్‌లో ఫుడ్ పాయిజనింగ్
- 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి
- ఘటనపై విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరిక
- విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడి




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం జిల్లాలో గల ఓ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో 92 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విచారణకు ఆదేశించారు. బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం లోగా దీనిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళ్తే.. పోలవరం జిల్లా రంపచోడవరం మండలం దేవరపల్లిలోని ఆశ్రమ బాలుర వసతి గృహంలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఆదివారం ముఖ్యమంత్రి కార్యాలయ (సీఎంవో) అధికారులతో చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించి వివరాలు - మిగతా 3లో

## మలేసియాలో త్వరలో యూపీఐ సేవలు.. భారతీయులకు మేలు..

- మలేసియాలో రాబోయే యూపీఐ సేవలు వీపీఏ (వర్చువల్ పేమెంట్ అడ్రస్), లేదా క్యూఆర్ కోడ్, లేదా మొబైల్ నెంబర్ ద్వారా అందుబాటులోకి వస్తాయి
- బ్యాంక్ అకౌంట్లతో పని లేకుండా ఈ సేవల్ని వినియోగించుకోవచ్చు
- టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ ద్వారా ఈ సేవలకు భద్రత ఉంటుంది



## బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత.. కనుమరుగవుతున్న మహిళా నేతలు!

- దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత
- రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం
- మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు
- షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం




## అది కేసీఆర్ మొదలుపెట్టారు.. జగన్ కొనసాగించారు

- ఏబీ వెంకటేశ్వరరావు ఆసక్తికర వ్యాఖ్యలు
- రాజకీయాల్లో అసభ్య పదజాలం వాడకం కేసీఆర్ నుంచే మొదలైందన్న ఏబీవీ
- కేసీఆర్‌ను గురువుగా భావించి జగన్ ఆ పరంపరను కొనసాగించారని ఆరోపణ
- తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ వ్యాఖ్యలను ప్రస్తావించిన ఏబీ వెంకటేశ్వరరావు
- ఇద్దరి నేతలదీ ఎదుటివారిని అణచివేసే తత్వం అని విమర్శ
- ఉన్నత పదవుల్లో ఉన్నవారు హుందాగా ఉండాలని సూచన



**అమరావతి**

రాజకీయాల్లో అసభ్య పదజాలం వాడే సంస్కృతికి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని, ఆ పరంపరను వైసీపీ అధినేత జగన్ ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగించారని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కేసీఆర్, - మిగతా 3లో



## ఏపీలో గ్రామీణ పర్యాటకానికి కొత్త ఊపిరి

### వాలంటీర్ యాత్ర సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్యం

### తద్వారా 9 మిలియన్లకు పైగా వ్యూస్

### 1,000కి పైగా బుకింగ్ ఎంక్వైరీలు

**అమరావతి**

ఏపీ పర్యాటక రంగాన్ని కేవలం కొన్ని ప్రదేశాలకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ప్రాంతాన్ని ఒక పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని కేవలం కొన్ని ప్రసిద్ధ ప్రదేశాలకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ప్రాంతాన్ని ఒక విశిష్ట పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఎండి ఆమ్రపాలి కాటల పర్యవేక్షణలో 'వాలంటీర్ యాత్ర' సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న డిజిటల్ క్యాంపెయిన్ అనూహ్య ఫలితాలను సాధించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్రంలోని అపురూపమైన పర్యాటక ప్రాంతాలను, గ్రామీణ సంస్కృతిని జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు 'వాలంటీర్ యాత్ర' సంస్థతో - మిగతా 3లో

# కాపు కాస్తామంటున్న వైసీపీ
# సామాజిక లెక్కల్లో జగన్ టీమ్

**గుంటూరు :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్త రాజకీయ దారులను వెతుకుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన ఆలోచనలు సాధారణ విశ్లేషణలకు భిన్నంగా ఉంటాయని, ఓటమి తర్వాత మరింత జాగ్రత్తగా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారని అనుచరులు అంటున్నారు. రాజకీయాల్లో ఓడిన చోటే తిరిగి బలం పెంచుకోవడం ఒక సంప్రదాయం. జగన్ కూడా అదే మార్గాన్ని ఎంచుకుని, పాత పద్ధతులకు బదులుగా కొత్త వ్యూహాలపై నమ్మకం పెట్టుకున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ ఓటమికి కారణమైన రాజకీయ, సామాజిక పరిణామాలను ఆయన లోతుగా అధ్యయనం చేస్తున్నారని ఇటీవల ఆయన ప్రసంగాలు సూచిస్తున్నాయి. ఈ వ్యూహాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు) పాత్ర కీలకంగా మారుతోంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ ఆయనకు మంత్రి పదవి దక్కేందుకు మూడున్నర దశాబ్దాలు పట్టింది. వైఎస్సార్ అనుచరుడిగా కాంగ్రెస్‌లో పనిచేసినా, ఉమ్మడి ఏపీలో ఎమ్మెల్యేగా గెలవలేకపోవడం ఆయన రాజకీయ ప్రయాణాన్ని నెమ్మదింపజేసింది. అయితే వైసీపీ ఏర్పడ్డాక జగన్ ఆయనకు ప్రాధాన్యత ఇచ్చారు. 2022లో మంత్రి పదవి ఇవ్వడమే కాకుండా, తాజాగా కాపులలో "టైగర్" అంటూ బిరుదు ఇచ్చి ముందుకు తెచ్చారు. జగన్ రాజకీయ లెక్కల్లో కాపు సామాజిక వర్గం ముఖ్యంగా కనిపిస్తోంది. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలుపులో వారి మద్దతు కీలకంగా నిలిచింది. అప్పట్లో ముద్రగడ పద్మనాభం (ఉద్యమం కూడా కలిసివచ్చి, గోదావరి జిల్లాలు ( వైసీపీకి బలంగా మారాయి. కానీ 2024 నాటికి పరిస్థితి పూర్తిగా మారింది. పవన్ కళ్యాణ్ రూపంలో కాపులకు బలమైన నాయకుడు రావడం, ఆయన చంద్రబాబు నాయుడు తో జట్టు కట్టడం వల్ల రాజకీయ సమీకరణలు తారుమారు అయ్యాయి. ఈ మార్పుతో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నేపథ్యంలో అంబటి రాంబాబు ఘటనను జగన్ వ్యూహాత్మకంగా ఉపయోగించుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అంబటి కుమార్తె మౌనిక మీడియాతో మాట్లాడుతూ తమపై అధికార దుర్వినియోగం జరుగుతోందని ప్రశ్నించడం కాపు వర్గాల్లో చర్చకు దారి తీసింది. జనసేన మద్దతుతో అధికారంలోకి వచ్చిన టీడీపీ ) తమపైనే బలప్రయోగం చేస్తుందా అనే సందేహాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇది నేరుగా రాజకీయ నేతలకు కాకపోయినా, కాపు సమాజంలో భావోద్వేగాలను రేకెత్తించడానికే అన్న విశ్లేషణ ఉంది. గుంటూరు జిల్లా లో జగన్ పర్యటన సమయంలో కాపు జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్పందన కనిపించిందని అంటున్నారు. అంబటి రాంబాబు భవిష్యత్తులో తన సామాజిక వర్గాన్ని ఎంతవరకు పోలరైజ్ చేయగలుగుతారన్నది కీలక



ప్రశ్నగా మారింది. వంగవీటి రంగా అనుచరుడిగా గతంలో కాపునాడు కార్యక్రమాల్లో పనిచేసిన నేపథ్యం ఆయనకు ఉంది. ఇప్పుడు వైసీపీ ఆయనను ముందుకు తెస్తూ కొత్త గుర్తింపునివ్వాలని చూస్తోంది. అంబటి విడుదల తర్వాత ఆయనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆలోచన కూడా పార్టీ వర్గాల్లో ఉంది. కూటమి వర్సెస్ అంబటి అంశం రాబోయే రోజుల్లో మరింత వేడెక్కే అవకాశముంది. ఈ మొత్తం వ్యవహారంలో జగన్ వేసిన అడుగు వ్యూహాత్మకమా కాదా అన్నది రాజకీయ ఫలితాలే తేల్చాలి.

### అంబాసిడర్ స్థాయికి అంబటి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రమోషన్ పొందాలన్నా.. పదవులు దక్కించుకోవాలని అనుకున్నా ప్రత్యర్థి పార్టీల నాయకుల మీద బూతులతో విరుచుకుపడాలి. ఆయా పార్టీల నేతల ఇళ్లపై కర్రలతో దాడులకు దిగాలి. లేకుంటే నిత్యం జగన్మోహన్ రెడ్డికి వీర విధేయుడుగా ఉంటూ ఆయన నామస్మరణ చేయాలి. ఆయన అడుగులకు మడుగులు వత్తాలి. అప్పుడే వారికి పదవులు లభిస్తాయి. పిలిచి మరి పదవులు కట్టబెడతారు. వైయస్సార్ కాంగ్రెస్ ఐదేళ్ల హయాంలో జరిగింది కూడా అదే. ఏదైనా మంత్రి పదవి నిర్వర్తిస్తే వారి శాఖలో ప్రగతి చూస్తారు. కానీ వైసీపీ హయాంలో శాఖల ప్రగతి కంటే ప్రత్యర్థులపై బూతులతో విరుచుకుపడే మంత్రులే అధికం. కొడాలి నాని కి తొలి మూడేళ్లు పదవి ఇచ్చారు జగన్. చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడనిదే పొద్దు గడవదు అన్నట్టు ఉండేది కొడాలి నాని పరిస్థితి. ఆ స్థాయిలో జగన్మోహన్ రెడ్డిని మెప్పించారు కనుక కొడాలి నానికి మంత్రి పదవి దక్కింది. ఏకంగా పౌరసరఫరాల శాఖ మంత్రిగా అవకాశం కల్పించారు. అంతెందుకు జోగి రమేష్ విషయంలో కూడా అదే జరిగింది. ఆయన చంద్రబాబు ఇంటి మీదకు కర్రలతో దాడికి తెగబడినందుకే జోగి రమేష్ కు ఏకంగా గృహ నిర్మాణ శాఖ మంత్రిగా క్యాబినెట్ లో చోటు కల్పించారు జగన్మోహన్ రెడ్డి. సొంత సామాజిక వర్గాన్ని జగన్ కోసం కించపరిచారు పేర్ని నాని ఇక అంబటి రాంబాబు గురించి చెప్పనవసరం లేదు. అప్పటికీ ఇప్పటికీ ఆయన నోరు అదుపులోకి రావడం లేదు. పోసాని కృష్ణ మురళి అయితే పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన కుటుంబాన్ని నీచాతి నీచంగా దూషించారు. ఏకంగా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కించుకున్నారు. ఇక రోజా గురించి చెప్పనవసరం లేదు. రోజా గురించి చెప్పనవసరం లేదు. బూతు సైగలతో,, చిల్లర మాటలతో ప్రత్యర్థులను రెచ్చగొట్టేవారు. రెచ్చిపోయేవారు. అందుకు ఆమె పర్యాటక శాఖ మంత్రి పదవి పొందారు. ఇలా జగన్ కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాజకీయ హద్దులు చెరిపేసి దిగజారి ప్రవర్తించిన ప్రతి ఒక్కరికి పదవులు దక్కాయి. ఇప్పుడు అంబటి రాంబాబుకు ఏ స్థాయిలో ప్రమోషన్ దక్కుతుందో చూడాలి.

# అఫెన్స్ మూడ్‌లోకి కల్తీ నెయ్యి

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత కొద్దిరోజులుగా ప్రకంపనలు సృష్టిస్తున్న కల్తీ నెయ్యి వ్యవహారం, అనూహ్యంగా అధికార కూటమి పార్టీల మధ్య సరికొత్త ఐక్యతకు పునాది వేసింది. విపక్షాల విమర్శలు, సాంకేతిక అంశాల నడుమ కొంత డిఫెన్స్ ధోరణిలో ఉన్నట్లు కనిపించిన టీడీపీ, జనసేన, బీజేపీలు ఇప్పుడు ఎదురుదాడికి సిద్ధమయ్యాయి. తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఆధ్యాత్మిక భావోద్వేగ అంశంగానే కాకుండా, రాజకీయ అస్తిత్వ పోరాటంగా మారింది. ఆరంభంలో ఈ విషయంలో కొంత తడబడినట్లు కనిపించిన అధికార కూటమి, ఇప్పుడు పూర్తిస్థాయి అప్రమత్తతతో విపక్షాలకు చెక్ పెట్టేందుకు సిద్ధమైంది. కల్తీ నెయ్యి అంశంలో సిట్ విచారణ, సుప్రీంకోర్టు వ్యాఖ్యలు, సీబీఐ ప్రమేయం వంటి అంశాలను అస్త్రాలుగా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ క్షమాపణ చెప్పాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్లు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేయాలని కూటమి నిర్ణయించింది. కేవలం ప్రభుత్వపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా గట్టి సమాధానం ఇవ్వకపోతే తప్పుడు సంకేతాలు వెళ్తాయని గ్రహించిన కూటమి నేతలు, గురువారం ఉమ్మడిగా మీడియా ముందుకు రావడం ఒక కీలక మలుపు. వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కూడిన ఒక అంతర్గత సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం ఈ వ్యూహంలో అత్యంత కీలకమైన భాగం. క్షేత్రస్థాయిలో ప్రజలకు కల్తీ జరిగిన తీరును, గత ప్రభుత్వ హయాంలో జరిగిన టెండర్ల ప్రక్రియను వివరించాలని నిర్ణయించాయి. సిట్ విచారణలో వెల్లడవుతున్న కీలక అంశాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకురావాలని, సోషల్ మీడియాలో విపక్షాలు చేస్తున్న నెగటివ్ ప్రచారాన్ని మూడు పార్టీల ఐటీ విభాగాలు సమన్వయంతో తిప్పికొట్టాలని తీర్మానించాయి. ఈ



అంశంలో పవన్ కల్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. దీనికి బీజేపీ జాతీయ స్థాయి మద్దతు కూడా తోడవడంతో, కూటమి మధ్య సైద్ధాంతిక సారూప్యత మరింత పెరిగింది. చంద్రబాబు అనుభవం, పవన్ కల్యాణ్ భావోద్వేగ సందేశం, బీజేపీ జాతీయ అండదండలు కలగలిసి వైసీపీని రాజకీయంగా ఇరకాటంలోకి నెట్టేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. సాధారణంగా కూటమి ప్రభుత్వాల్లో పార్టీల మధ్య చిన్నపాటి భేదాభిప్రాయాలు సహజం. కానీ, ఈ నెయ్యి కల్తీ వ్యవహారం ఆ గ్యాప్‌ను పూడ్చేందుకు ఉపయోగపడింది. విచారణ సంస్థల క్లీన్ చిట్ రాకముందే వైసీపీ హడావుడి చేస్తోందని, దీన్ని ఎదుర్కోవడంలో డైలమా వీడిపోయిందని స్పష్టమవుతోంది. ప్రభుత్వ గొంతు కంటే కూటమి గొంతు బలంగా వినిపిస్తేనే ఫలితం ఉంటుందని గుర్తించడం కూటమి పరిణతికి నిదర్శనం. మొత్తానికి, వైసీపీ విసిరిన సవాల్‌ను కూటమి పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకున్నాయి. ఈ ఉమ్మడి పోరాటం కేవలం కల్తీ నెయ్యి అంశానికే పరిమితం కాకుండా, భవిష్యత్తులో ఇతర పాలనాపరమైన సవాళ్లను ఎదుర్కోవడానికి కూడా ఒక నమూనాగా మారే అవకాశం ఉంది. సమన్వయం మెరుగుపడడం వల్ల ఏపీ రాజకీయాల్లో కూటమి మరింత బలోపేతం కానుంది. ఢిల్లీలోని అరిస్టో కెమికల్స్ నుంచి భోలేబాబా డెయిరీ డైరెక్టర్లు దాదాపు 8,900 కిలోల లాక్టిక్ యాసిడ్, లబ్సాను కొనుగోలు చేసినట్లు ఆధారాలు దొరికాయి. పామాయిల్, పామ్ కెర్నెల్ ఆయిల్ వంటి చౌకరకం నూనెలకు ఈ రసాయనాలను కలిపితే, అవి అచ్చం నెయ్యికి ఉండే రంగు, రుచి, వాసనను సంతరించుకుంటాయి. ల్యాబ్ పరీక్షల్లో కూడా ఇది నెయ్యి అని నమ్మించేలా చేసేందుకు బీటా-కెరోటిన్ , ఎసిటిక్ యాసిడ్ ఈస్టర్ వంటి మిశ్రమాలను కూడా జోడించారు. దాదాపు 57.56 లక్షల కిలోల నూనెను ఇలా రసాయనాలతో కల్తీ చేసి తితిదేకు (తిరుమల తిరుపతి దేవస్థానం) నెయ్యి పేరుతో అంటగట్టారు ఆహార భద్రతా చట్టం ప్రకారం పాలు, నెయ్యి వంటి ఉత్పత్తుల్లో లబ్సా వాడటం పూర్తిగా నిషేధం. ఈ రసాయనం కలిసిన పదార్థాలను తీసుకుంటే జీర్ణాశయం దెబ్బతినడం, పేగులకు గాయాలవ్వడం, కాలేయ వ్యాధులు తలెత్తుతాయి. దీర్ఘకాలంలో ఇది క్యాన్సర్‌కు కూడా దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక డెయిరీకి వేల కిలోల క్లీనింగ్ రసాయనాలు ఎందుకనే కోణంలో దర్యాప్తు చేసిన సిట్, కల్తీ నెయ్యి తయారీ కోసమే వీటిని వాడినట్లు స్పష్టం చేసింది.

## డ్రైవింగ్ లైసెన్స్‌లో ఆటోమెటిక్ ట్రాకింగ్

**విజయవాడ :** ఏపీలో వాహనదారులకు బిగ్ అలర్ట్.. డ్రైవింగ్ లైసెన్సులు పొందటం ఇకపై అంత సులభం కాకపోవచ్చు. ఎందుకంటే ఏపీలో కొత్తగా నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ విధానంలో డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అంత వీజీ కాదు. ఈ ట్రాకుల ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వం మారుతి సుజుకీ ఇండియా మధ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఏపీలో నాలుగుచోట్ల మారుతీ సుజుకీ ఇండియా ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ఏర్పాటు చేయనుంది. ఆంధ్రప్రదేశ్‌లో వాహనదారులకు ముఖ్య గమనిక. ఏపీలో ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు అందుబాటులోకి రానున్నాయి. మారుతీ సుజుకి ఇండియా.. ఏపీ ప్రభుత్వం కలిసి ఏపీలో నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ఏర్పాటు చేయనున్నారు. ఏలూరు, ఒంగోలు, విజయనగరం, అనకాపల్లి జిల్లాలలోని ఆర్టీవో కార్యాలయాల వద్ద ఈ ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేయనున్నారు. మారుతి సుజుకీ ఇండియా ఈ ట్రాకులను మూడేళ్లపాటు నిర్వహించనుంది. డ్రైవింగ్ మీద మంచి పట్టు వారే డ్రైవింగ్ లైసెన్సులు పొందేలా.. ఈ విధానం తీసుకువస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా రహదారి భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టు ట్రాకులు ఏర్పాటు, నిర్వహణ కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు మారుతి సుజుకీ ఇండియా శుక్రవారం ప్రకటించింది. ఏలూరు, విజయనగరం, ఒంగోలు, అనకాపల్లిలోని రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసుల వద్ద వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులను అందుబాటులోకి తెచ్చిన నాటి నుంచి మూడేళ్ల పాటు.. ఈ ట్రాకులకు కావాల్సిన ఆటోమేషన్, నిర్వహణ చూసేలాఏపీ ప్రభుత్వం మారుతి సుజుకీ ఇండియా మధ్య ఒప్పందం కుదిరింది. మరోవైపు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులలో మానవ ప్రమేయం ఉండదు. నైపుణ్యం కలిగిన వ్యక్తులే డ్రైవింగ్ లైసెన్సులు పొందేలా ఈ విధానం అమల్లోకి తెస్తున్నారు. మరోవైపు ఈ నాలుగు ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాకులు ద్వారా లైట్ మోటార్ వెహికల్స్, టూవీలర్లకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేయనున్నారు. మరోవైపు ఒంగోలులో ఏర్పాటు చేసే ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ వద్ద హెవీ మోటార్ వాహనాలకు కూడా లైసెన్సులు జారీ చేయనున్నారు.

## ఏపీలో గ్రామీణ పర్యాటకానికి కొత్త ఊపిరి

-మొదటిపేజీ తరువాయి

కలిసి చేపట్టిన వినూత్న ప్రచార కార్యక్రమం అద్భుత ఫలితాలను సాధించింది. కేవలం వాణిజ్య ప్రకటనలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా క్షేత్రస్థాయి అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. రెండు దశల్లో సాగిన పర్యాటక ప్రయాణం సత్ఫలితాలనిచ్చింది. ఢిల్లీ, రాజస్థాన్, అస్సాం, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్ కు 11 మంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు మొదటి దశలో 2025 డిసెంబర్ 13 నుండి 20 వరకు వారం రోజుల పాటు విశాఖపట్నం అరకు వ్యాలీ లంబసింగి ప్రాంతాల్లో పర్యటించారు. వీరి ద్వారా సుమారు 80100 అత్యుత్తమ నాణ్యత కలిగిన వీడియోలు, డ్రోన్ షాట్లు, సినిమాటిక్ ట్రావెల్ ఫిల్మ్-స్ తో రూపొందిన 80100 కంటెంట్ వీడియోలు సుమారు 40 లక్షల మందికి పైగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. వీరికి సోషల్ మీడియాలో 3 నుండి 6 లక్షల మంది ఫాలోవర్లు ఉండటంతో రాష్ట్ర పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. 2026 జనవరి 1317 వరకు కోనసీమ సంక్రాంతి సంబరాలు, సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటిచెప్పేలా కోనసీమలో రెండవ దశ పర్యటన సాగింది. అయోధ్య, కోల్‌కతా, ముంబై, ఒడిశా వంటి నగరాల నుండి వచ్చిన ఇన్‌ఫ్లుయెన్సర్లు భోగి మంటలు, ప్రభల తీర్థం, స్థానిక ఆచారాలను స్వయంగా అనుభవించి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆత్రేయపురం, అంతర్వేది, రాజమండ్రి వంటి ప్రాంతాల అందాలను వీరు అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ దశలో కేవలం 30 రీల్స్ ద్వారానే 5 మిలియన్ల వ్యూస్ లభించాయి. ప్రధానంగా కోనసీమ ప్రభల తీర్థాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో వీరి కషి అభినందనీయం. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆలోచనలతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతత్వంలో పర్యాటక శాఖ అధికారులు సాంప్రదాయ భారీ ప్రకటనల ఖర్చు లేకుండా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల ద్వారా చేపట్టిన ఈ ప్రచారం వల్ల గత నెల రోజుల్లోనే 1,000కి పైగా బుకింగ్ ఎంక్వైరీలు సాధించారు. వీటిని వెంటనే రాష్ట్రంలోని రిజిస్టర్డ్ టూర్ ఆపరేటర్లకు బదిలీ చేయడం ద్వారా స్థానిక హోమ్‌స్టేలు, గిరిజన గైడ్లు మరియు స్థానిక కళాకారులకు నేరుగా ఉపాధి లభించింది. తద్వారా పర్యాటక శాఖ అత్యంత నాణ్యమైన కంటెంట్ బ్యాంక్‌ను రూపొందించుకోవడే గాక స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేదోడుగా నిలిచింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో, రాష్ట్రవ్యాప్తంగా 'ఆర్ట్ విలేజ్‌ల' (కళా గ్రామాలు) అభివద్ధికి, హోమ్‌స్టే నెట్‌వర్క్ విస్తరణకు పర్యాటక శాఖ, వాలంటీర్ యాత్ర సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు విశాఖ సర్క్యూట్ లో 80, కోనసీమ సర్క్యూట్ లో 30 మొత్తంగా 11 వీడియోలు రూపొందించగా 9 మిలియన్లకు పైగా ప్రజలు వీటిని వీక్షించడం విశేషం. ఈ క్రమంలో వచ్చిన రెస్పాన్స్ ను చూసి రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుత ప్రదేశాలను ఈ తరహాలోనే ప్రమోట్ చేయనున్నారు. ఈ పర్యాటక విశేషాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో వీక్షించవచ్చని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

## ఆదాయంపై తర్జనభర్జన

-మొదటిపేజీ తరువాయి

సమర్థవంతంగా ఉపయోగించుకోవడంపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. వీటితో పాటు రాష్ట్ర యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం, 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానం అమలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర ర్యాంకును మెరుగుపరచడం, శాంతిభద్రతల పరిస్థితిపై కూడా సమీక్షించనున్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖలు సాధించాల్సిన లక్ష్యాలు, చేపట్టాల్సిన కార్యాచరణపై మంత్రులు, కార్యదర్శులు, జిల్లా స్థాయి అధికారులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనున్నారు.

## అది కేసీఆర్ మొదలుపెట్టారు..
## జగన్ కొనసాగించారు

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఉద్దేశించి నోటికి వచ్చినట్లు బూతులు మాట్లాడారని ఏబీ వెంకటేశ్వరరావు గుర్తుచేశారు. ఆనాడు ఉన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా ఆయన వ్యాఖ్యలను ఎవరూ గట్టిగా ఎదుర్కోలేకపోయారని అన్నారు. రాజకీయాల్లో ప్రత్యర్థులపై విమర్శలు చేయడం సహజమే అయినా, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదప్రయోగాలు చేయడం కేసీఆర్ హయాంలోనే మొదలైందని ఆయన స్పష్టం చేశారు. ఈ రకమైన రాజకీయ ధోరణి సమాజానికి మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్‌ను తమ గురువుగా భావించిన జగన్, అదే విధానాన్ని ఏపీ రాజకీయాల్లోకి తీసుకొచ్చారని ఏబీ ఆరోపించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకులు, మంత్రులు సైతం తెలుగుదేశం పార్టీ నాయకులను, వారి కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని దారుణమైన బూతులతో విరుచుకుపడ్డారని విమర్శించారు. ఇది రాష్ట్ర రాజకీయ సంస్కృతిని తీవ్రంగా దెబ్బతీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్, జగన్ ఇద్దరి రాజకీయ శైలి ఒకేలా ఉంటుందని, సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం కంటే, ఎదుటివారిని అణచివేస్తూ, తొక్కుకుంటూ ముందుకు సాగాలనే తత్వం వారిద్దరిలోనూ కనిపిస్తుందని ఏబీవీ విశ్లేషించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి పోకడలు చాలా ప్రమాదకరమని, ఆరోగ్యకరమైన వాతావరణానికి ఇది విఘాతమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వంటి ఉన్నత స్థాయి పదవుల్లో ఉన్న వ్యక్తులు హుందాగా వ్యవహరించాలని, బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవు పలికారు. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన నాయకులే బూతులు మాట్లాడటం ద్వారా యువతకు తప్పుడు సంకేతాలు పంపినట్లు అవుతుందని అన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్...

-మొదటిపేజీ తరువాయి

తెలుసుకున్నారు. శనివారం ఉదయం అల్పాహారం తిన్న తర్వాత 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించాయని అధికారులు సీఎంకు వివరించారు. వెంటనే వారిని మారేడుమిల్లి, రంపచోడవరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులందరి ఆరోగ్యం నిలకడగా ఉందని వారు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్‌ను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను అంచనా వేశామని అధికారులు తెలిపారు. హాస్టల్‌లో ఉన్న మిగతా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు, ఆహారం, నీటి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం పంపినట్లు వివరించారు. ఈ ఘటనపై విచారణకు ఒక జాయింట్ ఇన్స్‌పెక్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.

## అనంత, శ్రీ సత్యసాయి జిల్లాలకు మహర్దశ

**అనంతపురం :** ఇటీవల కేంద్రం రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కారిడార్లలో ఏపీకి కూడా స్థానం దక్కింది. ఈ క్రమంలో అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో కూడా ఖరీదైన ఖనిజాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ జరుగుతోంది. ప్రస్తుతం అక్కడ సర్వేతో పాటుగా పరిశోధనలు చేపట్టారు. అలాగే కడప జిల్లాలో కూడా ఖనిజాలు ఉన్నాయి. రాయలసీమను రతనాల సీమగా పిలుస్తారు.. అంతటి పేరు పొందిన ప్రాంతంలో ఇప్పటికి వజ్రాల వేట జరుగుతోంది. వర్షాకాలంలో పొలాల్లో వజ్రాలు బయటపడుతుంటాయి. అయితే రాయలసీమలో రత్నాల కంటే ఖరీదైన ఖనిజ సంపద ఉందని తెలుస్తోంది. కేంద్రం ఇటీవల ప్రకటించిన రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్‌లో ఉమ్మడి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు స్థానం దక్కింది. ఈ మేరకు అక్కడ ఖనిజాల కోసం అన్వేషణ చేయనున్నట్లు తెలుస్తోంది. అనంతపురం జిల్లాలో 2023లో హైదరాబాద్‌కు చెందిన నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ పరిశోధనలు చేసింది. పలు ప్రాంతాల్లో కొన్ని ఖనిజాలు (నియోబియం, నియోడైమియం, సిరియం, లాంథనం, ప్రాసోడైమియం, స్కాండియం, జిర్కోనియం, లిథియం) ఉన్నట్లు గుర్తించారట. ఈ ఖనిజాలను ఎయిర్‌క్రాఫ్ట్స్, స్మార్ట్‌ఫోన్లు, విండ్ టర్బైన్స్, కంప్యూటర్లు వంటి వాటిలో కూడా ఉపయోగిస్తారని చెబుతున్నారు. లిథియం చాలా అరుదుగా దొరికే నిక్షేపాలలో ఒకటి.. తాడిమర్రి, తురకవారిపల్లి, దాడితోట ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారట.

## వేల్పులగుంట గ్రామంలో రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఆత్మకూరు ఆర్డీవో బి. పావని





**ఆత్మకూరు ఆర్ సి ఇంచార్జ్ ఫిబ్రవరి 08,ప్రజా జ్యోతి:** నెల్లూరు జిల్లా ఏఎస్ పేట మండలం వేల్పులగుంట గ్రామంలో రైతులకు ఆత్మకూరు ఆర్డీవో బి.పావని ఆదివారం డిజిటల్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఇటీవల గ్రామంలో రీ సర్వే నిర్వహించిన అనంతరం రైతులకు వారి భూ వివరాలతో 222 నూతన డిజిటల్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో బి.పావని రైతులతో మాట్లాడుతూ మీ సమగ్రమైన భూ వివరాలతో ఖచ్చితమైన సమాచారం పొందుపరిచే డిజిటల్ విధానంలో ఈ పాస్ పుస్తకాలు అందిస్తున్నామని ఈ పాసుపుస్తకాలు మీకు మీ భూములకు రక్షణగా ఉంటాయని తెలిపారు.'

## ఉచిత సామూహిక వివాహాలకు హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** ఆదివారం మండలంలోని ఎన్ వెంకటం పల్లి గ్రామం నందు శ్రీశ్రీ పెద్ద కదిరప్ప స్వామి కొండమీద పెరవలి గ్రామ వాస్తవ్యులు శ్రీశ్రీ పారా రామన్న కుమారుడు శ్రీ పారా చిట్టన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత సామూ హిక వివాహాలు కార్యక్రమంలో వారి ఆహ్వానం మేరకు గుంత కల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించ డం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నూతన వధూవరు లకు తాళిబొట్లు మరియు నూతన వస్త్రాలను అందించా రు అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పారా రామన్న కుటుంబ సభ్యులు ఈ కదిరప్ప స్వామి కొండమీద ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఈసారి 54 జంటలకు శ్రీ పారా చిట్టన్న ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించారని, ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం చాలా సంతో షకరంగా ఉందని ఈ నూతన జంటలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగిందని ఈ సందర్భంగా ఈరోజు మూడుముళ్ల బంధం తో ఒకటైన నూతన వధూవరు లకు పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా దీవించినట్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉనికిని కాపాడుకోవడం కోసమే జగన్మోహన్ రెడ్డి యాత్రలు చేస్తున్నారు

### జగన్మోహన్ రెడ్డి యాత్ర కారణంగా రాంబాబు భార్గవ్ అనే వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం

### తిరుమల లడ్డు కల్తీవంటి అంశాలను దృష్టి మరల్చేందుకే కుట్రపూరిత యాత్రలు

### గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి :** తిరుమల లడ్డు కల్తీ వంటి సున్నితమైన అంశాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి కుట్ర పూరితయాత్రలు జగన్ చేస్తున్నారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. ఆదివారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారికి స్వామీజీలు కూడా లేఖ రాశారని శ్రీవారి లడ్డులో రసాయనాల వ్యవహారంపై స్వామీజీలందరూ అగ్రహం వ్యక్తం చేస్తున్నారు ప్రసాదాన్ని కల్తీ చేయడం వల్ల భక్తుల మనోభావాలకు దారి తీయడమే వైసిపి నాయకులు చేశారని భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వారిని కఠినంగా శిక్షించాలని గాజుల ఖాదర్ భాషా తెలిపారు జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో రసాయనాలతో తిరుమల లడ్డు తయారు చేయడం చాలా దారుణమని విశ్వాసాలు ఆచారాలు సంప్రదాయాలపై దెబ్బతీశారని ధార్మిక విశ్వాసాలను అవమానించిన వారిపై కఠినంగా శిక్షించాలని తెలిపారు గత వైసిపి ప్రభుత్వం లో నియంతృత్వ పరిపాలన సాగిందని హామీలన్నీ యూ తుంగలో తొక్కారని ప్రజల జీవితాలతో ప్రజల మనోభావాలతో ఆడుకున్నారని చెప్పారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బసిరెడ్డి సాగీర్ రోఫా అజ్మత్ ఆసిఫ్ గని రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# దీక్షల్లో అత్యుత్తమైనది శివ దీక్ష..!

## నమశ్శివాయ నామస్మరణతో మార్మోగిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం





**నందవరం ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి ):**మండల పరిధిలో ని ముగతి గ్రామం లో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివ దీక్షలు గత కొద్ది రోజుల నుంచి ప్రారంభమయ్యాయి. శివ స్వాముల ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయ మార్మోగింది.ఈ రోజు ఆలయ ప్రధాన అర్చకులు పవన్ స్వామి ఆధ్వర్వంలో అధిక సంఖ్యలో శివ భక్తులకు ఇరుముడి నెత్తిన పెట్టి శివ స్వాములను సాగనంపారు. నుదుటన, విభూతి కుంకుమ ధరించిన శివ స్వాములకు ప్రతిరోజు శివుడికి అభిషేకం నిర్వహించారు.

ప్రతి యేట:- శివరాత్రి ముందు శివుడి మలధారణ చేసి, శివరాత్రి నాడు లింగోధ్భవ సమయంలో మాల విరమణ చేస్తారు. అయితే దాదాపు 32 సంవత్సరాల నుండి ప్రతియేటా శివుడి మాల వేసుకోవడం అనవాయితీగా వస్తుంది. మానవుడు భగవత్ దీక్ష కలిగియుంటే అరిష్టాలు తొలిగి, సిరి సంపదలు, సుఖ సంతోషాలు, కల్గుతాయని భక్తుల విశ్వాసం.. దీక్షల్లో అత్యు త్తమైనది శివ దీక్ష, లయకారుడైనా శివుడిని రూపం ధరిస్తే మోక్షం కల్గుతుందని భక్తుల నమ్మకం.. అందుకే శుభకరుడైన మహాశివుడిని భక్తులు కొలుస్తారు. దీక్షల్లో అత్యుత్తమైనది శివదీక్ష.. మహాశివరాత్రి వరకు 41 రోజుల పాటు శివమాల ధరిస్తారు.. ప్రతి రోజు సూర్యోదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఇలా ప్రతి రోజు కఠిన నియామాలతో శివుడిని పూజిస్తూ. కఠిక నేలపై నిద్రిస్తారు. వీటిలో శివ దీక్షలు మహామండలం 108 రోజు, మండల దీక్ష 41 రోజులు, అర్థమండల దీక్ష 21 రోజులు 11 రోజులు ధరిస్తారు..

శివమాల ధరించే స్వాములు:- కఠిన నియమాలు పాటిస్తారు.. తప్పని సరి సరిగా శివుడికి అభిషేకం చేసిన తర్వాతనే లింగం ధరించిన స్వాములు మాలలు వేస్తారు.. చందన వర్ణం వస్త్రాలను ధరించి, నుదుట విభూతి, కుంకుమ చందనం, మెడలో రుద్రాక్షమాల ధరిస్తారు. దీక్ష సమయంలో మంచి నియమాలు పాటిస్తే సంపూర్ణ ఫలితం లభిస్తుందని అర్చకులు తెలిపారు. అంతే కాకుండా భక్తులకు ఉచిత అన్నదానం కోసం ఇంటి ఇంటికి భిక్షాటన చేసి బియ్యం సేకరించి రోజు నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడి కట్టుకొని శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు గ్రామ నాయకులు ముగతి ఈరన్న గౌడ్, భార్గవ్ యాదవ్ లు రెండు వాహనాలు ఉచితంగా పంపించారు. ఈ కార్యక్రమం లో గురుస్వాములు నరసింహస్వామి,వెంకటరెడ్డి స్వామి, శివ స్వామి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

**గుంతకల్లు ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12వ తేదీన కార్మికుల సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతును ఇస్తుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు సురేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచం లోనే అత్యధికంగా యువత కలిగిన దేశంగా భారతదేశ ము ఉన్నది అటువంటి దేశంలో ఈరోజు ఉపాధి కరువైంది ఏదైతే కార్మికులు చేయబోతు న్న కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి ఈ సమ్మె లో పెంచిన పనిగంటలు విధానాన్ని మరియు అదేవిధంగా 29 లేబర్ కోడ్ ల ను కుదించి 4 లేబర్ కోడ్ అమల్లోకి తెస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈరోజు 8 గంటల పని విధానంలోనే సంపూర్ణంగా ఉపాధి కల్పించ లేని స్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వం ఉంది.అటువంటిది ఈ రోజు 12గంటల కు పెంచి యువతకు ఉపాధి అవకాశా లు లేకుండా చేస్తుంది వీటిని వెంటనే విరమించుకోవాలని. అదేవిధంగా గిగ్ వర్కర్స్ గా ఉన్నటువంటి యువత మొత్తం భద్రత లేని కార్మికులు గా ఉంటూ వారికి సరైన వేత నం లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు వీరందరూ కూడా ఈ కార్మిక చట్టాల వల్ల పూర్తిగా భద్రతను కోల్పోతుంది అదే విధంగా ఈరోజు దేశంలో ఉన్నటువంటి పబ్లిక్ సెక్టార్స్ ను ప్రైవేటు సెక్టార్ లో మారుస్తూ యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తూ అదే విధంగా ప్రతి సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని మభ్యపెట్టి ఈరోజు ఉన్న ఉద్యోగాలు కూడా లేకుండా పోయే పరిస్థితి నెలకొని కాబట్టి వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని వెంటనే ఈ కార్మిక చట్టాలను వెనక్కి తీసుకొని యధాతథం గా ఉన్న కార్మిక చట్టాలు కొనసాగించాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తూ లేని పక్షంలో రాబోవు రోజుల్లో ఈ కార్మిక సంఘాల తో పాటు ఆందోళన లో ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొంటూ ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజే యడం జరిగింది. ఈ సమావేశంలో మహి, జయరాం తదితరులు పాల్గొన్నారు.




## హిందువుల మనోబావాలను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వం



**కోవెలకుంట్ల ( బనగానపల్లె )ప్రజా జ్యోతి ( పిబ్రవరి )=8 :** బనగానపల్లె పట్టణం వైఎస్సార్సీపీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు అదివారం వైఎస్సార్సీపీ పార్టీ పార్టీకార్యలయంలో ఎర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతుప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న కూటమి ప్రభుత్వం ఆయన అన్నారు చంద్రబాబు ,లోకేష్,పవన్ కళ్యాణ్ లు ప్రవర్తిస్తున్న తీరు,మాట్లాడే మాటలు చూస్తుంటే బాధ కలుగుతుంది ఆయన అన్నారు మొన్నటివరకు తిరుమల లడ్డూ లో పంది కొవ్వు,గొడ్డు మాంసం,ఫిష్ ఆయిల్ కలిసింది అని ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన తీరు చాలా బాధేసింది అన్నారుకల్తీ లడ్డు లో రోజుకో,పూటకో మాట మారుస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ూ= డైరీ నుంచి వచ్చిన నెయ్యి ట్యాంకర్ లను వెనక్కి పంపించిన కూటమి ప్రభుత్వం అన్నారు తిరుపతి కి సమీపంలోని క్రషర్ మిషన్ వద్ద ఉంచిఅదే నెయ్యి ట్యాంకర్ లను వైష్ణవి డైరీ పేరుతో వా డినఅదే నెయ్యిని టీటీడీ అధికారుల పంపించ్చారంన్నారు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేక ఏదో ఒక విషయం మీద డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారుతిరుమల లడ్డు మీదనే కాకుండా శ్రీశైలం లడ్డులలో కూడా టాయిలెట్స్ కు వాడే కెమికల్స్ వాడుతున్నారు అంటూఎమ్మిగనూరు సభలో అసత్య ప్రచారం చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు రాజకీయ జీవితం కోసం కోట్లాది మంది హిందూ మనోభావాలతో ఆడుకుంటున్న చంద్రబాబు అండ్ కో సిబిఐ నివేదిక ఇచ్చిన తరువాత కూడా అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న చంద్రబాబు నాయుడుగారు అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్సీపీ నాయకుల పై అక్రమ కేసులకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం అన్నారు వైఎస్సార్సీపీ నాయకుల పై ఆస్తులపై, విధ్వంసాలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం. అన్నారు రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువు అయ్యాయి అన్నారు రాష్ట్రంలో ఇంత విధ్వంసాలకు పాల్పడుతుంటే పెట్టుబడులు ఎక్కడి నుంచి వస్తాయ అన్నారు ఇప్పటికైనా డైవర్ట్ పాలిటిక్స్ కు చరమగీతం పాడి అభివృద్ధి పై దృష్టి పెట్టండి ఆయన అన్నారుఈ కార్యక్రమంలో అబ్దుల్ ఫైజ్. సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి సన్నల జనార్దన్ రెడ్డి అంబటి రవికుమార్ రెడ్డి కంపమల్ల సోముల లోకేశ్వరరెడ్డి సోముల. వెంక్క టేశ్వరరెడ్డి తదితరులు పాల్గోన్నారు

## హుస్సేన్ కుమార్తె వివాహా ఎల్లి నూతన వదూవరులను అశీర్వ దించిన బనగనపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి గారు





**కోవెలకుంట్ల (బనగానపల్లె )ప్రజా జ్యోతి పిబ్రవరి =8( యస్. భాస్కర్ విలేఖరి ):** బనగానపల్లె పట్టణం కొండపేట కు చెందిన కీర్తి శేషులు సజ్జాత్ హుస్సేన్ కుమార్తె వివాహ వలిమా కార్యక్రమానికి హాజరు అయి నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి గారు.సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి సన్నల జనార్ధన్. రెడ్డి అంబటి రవి కుమార్ రెడ్డి పాల్గోన్నారు

# రాయపూర్‌లో తెలుగు సంఘాల ఆత్మీయ కలయిక

- తెలుగు ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి .యూ.సి చైర్మెన్ కూన రవికుమార్
- ఘనంగా స్వాగతం పలికిన రాయపూర్ ఆంధ్ర తెలుగు సమాజ్ సభ్యులు
- తెలుగు ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం
- రాయపూర్ లో నివాస్తున్న తెలుగు ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే కూన
- సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తా

: ఎమ్మెల్యే కూన రవికుమార్







**రాయపూర్ ,ప్రజాజ్యోతి న్యూస్:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర రాజధాని రాయపూర్ లో రాయపూర్ ఆంధ్ర తెలుగు సమాజ్ -- రాయపూర్ కళింగ సమాజ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.తెలుగు ప్రజల ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణే లక్ష్యంగా ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు రాయపూర్ ఆంధ్ర తెలుగు సమాజ్ - కళింగ సమాజ్ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కూన రవికుమార్ మాట్లాడారు.తెలుగు ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొన్నారు.రాయపూర్‌లో నివసిస్తున్న తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా విని,వాటికి పరిష్కారం కోసం తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్న తెలుగు ప్రజల సమస్యలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ,ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి తో చర్చించి శాశ్వత పరిష్కారం కల్పించేలా చర్యలు చేపడతామన్నారు. తెలుగు ప్రజలు ఎక్కడ ఉన్నా వారి అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు, పెద్దలు ఎమ్మెల్యే సేవలను కొనియాడుతూ,తెలుగు ప్రజల పట్ల ఆయన చూపుతున్న చిత్తశుద్ధికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ కళింగ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు గౌరీ శంకర్ ,రాయపూర్ కళింగ సంఘం అధ్యక్షుడు సనపల జగదీష్ రావు ,ప్రధాన కార్యదర్శి హిమగిరి ,ఆంధ్రా సంఘం అధ్యక్షుడు జి. స్వామి , టి .డబల్యూ.ఎస్ అధ్యక్షుడు టి. గోపి ,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం అయ్యప్ప ,షోలాపురి మత కమిటీ సభ్యులు, కళింగ, ఆంధ్రా సంఘాల కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12 న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి న్యూస్ :** లేబర్ కోడ్ లు, జి .రామ్. జి ఉపాధి చట్టం, 2026 విత్తన చట్టం, విద్యుత్ చట్టం ల రద్దు కొరకు జరుగుతున్నదేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొనండి.సిఐటియు, ఏపీ. రైతు సంఘం పిలుపు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక వర్గాలకు నష్టం కలిగించే విధంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గ్రామీణ పేద, కౌలు రైతులు మరియు వ్యవసాయ కార్మికులకు ఉపాధి కలిగించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా తెచ్చిన జి రామ్ జి ఉపాధి చట్టం రద్దు చేయాలని, రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగామద్దతు ధర చట్టం అమలు చేయాలని, స్వేచ్ఛ మార్కెట్ పేరుతో రైతులకు నష్టం కలిగించే విధంగా అమెరికాతో చేసుకుంటున్న వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఈ నెల 12వ తేదీన కార్మిక సంఘాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెలో ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ఉద్యోగులు, కార్మికులు, రైతు లు,కూలీలు ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి .శ్రీనివాసులు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రాజ్యలక్ష్మి గారు,ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏ .సురేష్ మరియు అంగన్వాడి ,ఆశ, పంచాయతీ కార్మిక సంఘాల , రైతు సంఘాల నాయకులనాయకులు ఆళ్లగడ్డలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రామచంద్రుడు , శ్రీనివాసులుమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులోతమకున్న సంఖ్యా బలాన్ని ఉపయోగించుకొని దేశ ప్రజలందరికీ నష్టం కలిగించే విధంగా ప్రధానంగా దేశంలోని కార్మికులు, ఉద్యోగులు, వ్యవసాయకార్మికులు రైతుల ఉపాధి ని హరించే విధంగా, వారికున్న చట్టాలను తుంగలో తొక్కుతూ నూతన చట్టాలు తెస్తున్నదన్నారు. ఇప్పటికే దేశంలో పంటలు పండించిన రైతాంగానికి గిట్టుబాటు ధరలు లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే స్వేచ్ఛ మార్కెట్ పేరుతో అమెరికాతో దుర్మార్గమైనఒప్పందాలు చేసుకొని దేశంలోని రైతాంగానికి నష్టం కలిగిస్తుంది అన్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులు సమస్యల పైన ప్రశ్నించే హక్కు లేకుండా చేస్తుందని, ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు అమలు జరిగేలా చేస్తుందన్నారు. గ్రామీణ వ్యవసాయ కార్మికులు పేద రైతులకు ఉపాధి కలిగించే విధంగా ఉన్నటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి జి రామ్ జి అని పేరు మార్పు చేసే స్వాతంత్ర సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ గారిని అవమానించిందని, అలాగే వాటికి ఇచ్చి నిధులను 90 శాతం నుండి 60 శాతం కు కుదించి భవిష్యత్తులో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే బాధ్యత నుండి తప్పించుకునే ప్రయత్నం కేంద్రం చేస్తుందన్నారు. ఇప్పటికే దేశంలో వ్యవసాయ పెట్టుబడులు పెరిగి, సరైన దిగుబడి రాక, అందించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, ప్రభుత్వాలు ప్రకటించిన అరకొర మద్దతు ధరలు అమలు జరగక అప్పుల పాలైన రైతన్నలు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని అన్నారు ఆత్మహత్యల నివారణ కోసం రైతుల అప్పులను రద్దు చేయమంటే పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీల కు అప్పులను రద్దు చేస్తూ దేశానికి అన్నం పెట్టే కష్టజీవుల కడుపులో మారుస్తున్నవి.,అందువల్ల దేశంలోని ఉద్యోగ కార్మిక రైతు కూలీలందరూ ఐకమత్యంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని, అందుకోసం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. అనంతరం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించి సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.

## కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని కంపమల్ల గ్రామం నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ.





**కోవెలకుంట్ల ( బనగానపల్లె )ప్రజా జ్యోతి ఫిబ్రవరి )= 8(యస్.భాస్కర్ విలేఖరి ) :** ప్రజల భద్రత, రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, నేరాలు అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ఆదివారం కార్డన్ & సెర్చ్ నిర్వహించారు అనుమానాస్పద ప్రదేశాల తనిఖీలు, వాహనాల పరిశీలన, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలు....నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచాలని,ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాన్ IPS గారి ఆదేశాలమేరకు నేటి ఉదయం తెల్లవారుజామున కోయిలకుంట్ల సర్కిల్ పరిధిలోని కోయిలకుంట్ల, సంజామల, రేవనూరు పోలీస్ అధికారులు మరియు సర్కిల్ సిబ్బందితో కలిసి సమస్యాత్మకమైన కంపమల్ల గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ?ఈ సందర్భంగా పోలీస్ అధికారులు అనుమానాస్పద ప్రదేశాల తనిఖీలు నిర్వహించడంతోపాటు రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇలలో సోదాలు నిర్వహించడం జరిగింది. అంతేకాక గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సైబర్ భద్రత, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడం జరిగింది మరియు చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.?ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు.?జిల్లా వ్యాప్తంగా పోలీసు విభాగం సమన్వయంతో మరియు స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. ఈకార్యక్రమంలో కోవెలకుంట్ల జయ అనుమంత నయక్ ‌ల జగదీశ్వరరెడ్డి రేవనూరు .సంజామల ‌ల × లు పోలీస్ సిబ్బంది గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు జిల్లా పోలీస్ కార్యాలయం నంద్యాల.

## కార్మికుల సంక్షేమం ,భద్రత టి ఎన్ టి యు సి తోనే సాధ్యం.

మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్.



**ముత్తుకూరు,ఫిబ్రవరి 8( ప్రజా జ్యోతి)** కార్మికుల సంక్షేమంతో పాటు సమస్యల పరిష్కారానికి తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తోనే సాధ్యమవుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం టిడిపి పార్టీ కార్యాలయంలో తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నూతన కార్యవర్గాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు నీలం అధికారికంగా ప్రకటించారు. టి ఎన్ టి యు సి మండల అధ్యక్షునిగా తిన్నెలపూడి సిద్దు , ప్రధాన కార్యదర్శిగా మోహన్ రావు, ఉపాధ్యక్షులుగా కోట ప్రసాద్ రెడ్డి, చరణ్ తేజ, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాజేష్, పట్టపు నరసింహ, నాశిన రాజేష్ లు నియామక కావడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని మండల టిడిపి నాయకత్వం అభినందించి మండల టిడిపి అధ్యక్షుడు నీలం ఏర్పడిన టి ఎన్ టి యు సి కార్యవర్గాన్ని ఉద్దేశించి సన్మానం చేసింది. నూతనంగా మాట్లాడారు. కార్మికుల సమస్యల పైన క్షేత్రస్థాయిలో వాస్తవ విషయాలు చూసుకుంటూ పరిష్కారం మార్గాన్ని చూడాలన్నారు. స్థానిక కార్మికులనే కాకుండా ఇతర రాష్ట్రాల కార్మికుల భాష పరిజ్ఞానం లేక ఇబ్బందులు పడుతుంటారని వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ పెడుతూ పరిశ్రమల్లో వారికి రావలసిన ప్రయోజనాలు అందే విధంగా చూడాలన్నారు. అనంతరం టి ఎన్ టి యు సి మండల అధ్యక్షుడు తిన్నెలపూడి మాట్లాడారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, మండల సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలతో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామన్నారు. ఒకవైపు పారిశ్రామిక అభివృద్ధికి సహకరిస్తూ మరోవైపు కార్మికుల సంక్షేమాన్ని కూడా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దీనయ్య , బీసీ నాయకులు ముత్యం గౌడ్, అక్కయ్య గారి ఏడుకొండలు , ఐ టీడీపీ అధ్యక్షులు సతీష్, నాయకులు మైనుద్దీన్, వెంకట రమణయ్య నాయుడు, తెలుగు మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రైతన్న నమోదు చేయించుకో

సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఐడి నెంబర్ ను రైతులు నమోదు చేసుకోవాలని

మండల వ్యవసాయ అధికారి అమర్నాధ్ రెడ్డి



**దువ్వూరు,ఫిబ్రవరి 08 ( ప్రజా జ్యోతి )** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఐడి నెంబర్ను రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాధ్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.పీఎం కిసాను పంటల బీమా అన్నదాత సుఖీభవ మరియు ఇతర సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఐడిని నమోదు చేసుకోవాలని, రైతు తన సొంత మొబైల్ ద్వారా గాని లేదా సమీపంలోని రైతు సేవా కేంద్రం కెళ్ళి వ్యవసాయ సహాయకులు వద్ద నమోదు చేసుకోవచ్చుని.దీనికి కావలసిన పత్రాలు పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు,ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ కావున మండలంలోని రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ ఐడిని పొందవలెనని తెలిపారు.


## ప్రశాంత వాతావరణం కోసమే గ్రామాల్లో పల్లె నిద్ర ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి, ఫిబ్రవరి 8,ప్రజాజ్యోతి న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు కొవ్వూరు డి.ఎస్.పి డి దేవకుమార్ రూరల్ సీఐ కే విజయబాబు పర్యవేక్షణలో తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఎస్సై టి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల పై భద్రత, అవగాహన, పోలీసు--ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలని, ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలు , నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మహిళా భద్రతా విధానాలు, సెల్ఫ్ డిఫెండింగ్ టెక్నిక్స్, సైబర్ నేరాలు, లోన్ యాప్‌లు, ట్రాఫిక్ నియమాలు, సోషల్ మీడియా మోసాలు, యాంటీ డ్రగ్స్, బాల్య వివాహాలు మరియు శక్తి యాప్‌ల డౌన్‌లోడ్ గురించి అవగాహన కలిగించారు.అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ఆధారాల సేకరణలో కలిగే ప్రయోజనాలను వివరించారు.గ్రామస్థులతో సమావేశం నిర్వహించి.వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమను ఆశ్రయించాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్టేషన్ సిబ్బంది ఉన్నారు

## ఘనంగా దుర్గాదేవి 32 వ యాత్ర మహోత్సవాలు

- మూడు రోజుల పాటు ఘనంగా జరగనున్న ఉత్సవాలు
- వేకువజాము నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు
- వేదమంత్రాలతో అమ్మవారికి ముద్రాలతో అభిషేకాలు
- అమ్మవారి దర్శనం చేసుకున్న భక్తజనులు






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం తండ్యాం పంచాయతీ పరిధిలో శ్రీరామ్ నగర కాలనీలో వెలసియున్న శ్రీ దుర్గాదేవి 32 వ యాత్ర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి..ప్రతీ ఏటా అమ్మవారి ఉత్సవాలను గ్రామ పెద్దల సహకారంతో ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ ఏడాది ఆదివారం తో ప్రారంభమైన ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి.ఆదివారం నాడు గ్రామ పురోహితులు గన్నవరపు రాంబాబు , నాగేశ్వర శర్మ సారథ్యంలో వేద మంత్రోచ్ఛరణలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలతో ముద్రాలతో అమ్మవారికి అభిషేకం కార్యక్రమం కన్నులపండువగా జరిగింది.అనంతరం లలిత సహస్ర నామ పారాయణ ,కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు..


## రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి .

పొందూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్.



**పాలకొల్లు/పొందూరు, (ప్రజాజ్యోతి ఫిబ్రవరి 8.** పొందూరు మండలంలోని గ్రామాలలో వరుస వెంబడి జరుగుతున్న రెవెన్యూ గ్రామ సభలను వ్యవసాయ భూములు కలిగిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ సయ్యద్ మౌలానాపాజిల్ సూచించారు. పొందూరు మండలం కొమ్ముకిన్నాల, కవిటం, వేదంగి మినిమించిలిపాడు గ్రామాలలో ఆదివారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలలో తహసీల్దార్ మాట్లాడారు. గ్రామాల్లో లో రీ-సర్వే జరిగిన పిదప రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వడంతో ఇచ్చుటకు ముందుగా వ్యవసాయ భూములు కలిగిన రైతులకు వారి డేటా లో దొర్లిన తప్పులను సరి చేయుటకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. గ్రామసభలలో కొమ్ము చిక్కాలలో 988, కవిటంలో - 1094, వేదంగిలో -1222 , మినీమించిలిపాడు లో 264 ఖాతాలను ఆయా గ్రామాలలో వీఆర్ఓ లన సిబ్బందిని నియమించి పరిశీలించడం జరిగిందన్నారు. ఈ గ్రామాలలో సోమవారం సాయంత్రం వరకు గ్రామ సభలు నిర్వహించబడతాయని తహసీల్దార్ తెలిపారు. ఆర్ ఐ లు సర్వేయర్లు రైతులు గ్రామ సభలలో పాల్గొన్నారు.

# డ్రోన్ ద్వారా బహిరంగంగా మద్యం సేవిస్తున్న వ్యక్తుల అరెస్ట్.



ఆళ్లగడ్డ టౌన్ సి ఐ యుగంధర్

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ ఐ పి ఎస్ఆదేశాలమేరకు నంద్యాల జిల్లా పోలీసులు నేరాల నియంత్రణలో భాగంగా బహిరంగ మద్యపానాన్ని కట్టడి చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డ్రోన్ ల సహాయంతో, వివిధ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో, ఆళ్లగడ్డ పట్టణ పోలీసులు ఆళ్ళగడ్డ పట్టణ పరిధిలోని వివిధ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించేందుకు అవకాశం ఉన్న పలు ప్రాంతాలను ఆదివారం నాడు డ్రోన్ లతో జల్లెడ పట్టారు. ఆళ్ళగడ్డ పట్టణం మార్కెట్ యార్డు సమీపంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులను ఆళ్లగడ్డ పోలీసులు డ్రోన్ ద్వారా గుర్తించి వెంటనే అక్కడికి పోలీసులను పంపి, వారిని పట్టుకుని బహిరంగంగా మద్యం సేవించడం నేరమని మరియు ప్రజా భద్రతకు భంగం అని వారికి తెలిపి వారిపై బహిరంగ మద్యపానం చేసినందుకు కేసు నమోదు చేయడశీ జరిగింది.

# జనసేన తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకుడు

. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఇంచార్జ్ టీవీ రామారావు



**తాళ్లపూడి, ఫిబ్రవరి 8,ప్రజాజ్యోతి న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గం మార్కొండపాడు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఉప్పులూరి దుర్గాప్రసాద్ ఆదివారం జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు సిద్ధాంతాలకు ఆకర్షితులై నియోజవర్గ జనసేన ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు సమక్షంలో జనసేన కండువా కప్పుకోవడం జరిగింది. ఇదే గ్రామం నుంచి త్వరలోనే సభ ఏర్పాటు చేసి మరి కొంతమంది నాయకులు జాయిన్ అవుతారని అన్నారు. ఈ సందర్భంగా టివిఆర్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ జనసేన సిద్ధాంతాలకు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ ఐక్యతతో ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో మార్కొండపాడు జనసేన పార్టీ అధ్యక్షుడు వెంకట సుబ్రహ్మణ్య శర్మ, రావూరుపాడు ఎంపీటీసీ వీరా హరిబాబు మరియు జన సైనికులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహనా



**దువ్వూరు,ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి)** దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై దువ్వూరు పోలీసులు మరియు నేషనల్ హైవే సిబ్బంది ఆదివారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ భూషణం మరియు నేషనల్ హైవే పెట్రోలింగ్ ఆఫీసర్ విజయ్ మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్లు జాతీయ రహదారిపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని ఆపోజిట్ మార్గంలో వెళ్లకుండా చూసుకోవాలని అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపకూడదని ట్రాక్టర్ డ్రైవర్లకు సూచనలు చేశారు. జిల్లెల్ల గ్రామంలో ఉన్న అన్ని ట్రాక్టర్లకు హైవే సిబ్బంది రేడియం స్టికర్ ను ట్రాక్టర్ వెనుక భాగాన అతికించారు.. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హరి మరియు గ్రామంలో ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బనగానపల్లె RDO ఆఫీసును త్వరగా పూర్తిచెయాలని మంత్రి బీసీ జనార్ధనారెడ్డి ఎస్సీ ఎస్టీవిలెన్స్ అండ్ మానిటింగ్ సభ్యులు బాలనాగన్న అన్నారు





**కోవెలకుంట్ల ( బనగాన పల్లె )ప్రజా జ్యోతి (ఫిబ్రవ రి) =8 కోవెలకుంట్ల (భాస్కర్ విలేఖరి ):** నంద్యాల జిల్లా బనగాన పల్లె ను డివిజనల్ చేసి దానికి ఒక ప్రత్యేకమైన ఆఫీసును కూడా ఏర్పాటు చేసి అందులో ప్రజలకు అందుబాటులో సేవ చేయడానికి వీలుండే విధంగాతీ.ఎ.శీ. ఆఫీసును బనగానపల్లెలో ఉన్న పాత ఎమ్మార్వో ఆఫీసును, తీఎశీ. తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక సదుపాయాలు, మరియు పెట్టుబడును, రోడ్లు భవనాలు శాఖ మాత్యులు మరియు బనగానపల్లె శాసనసభ్యులు అయినటువంటి గౌరవనీయులు పెద్దలు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి గారి కృషి ఎంతో అమోఘమని నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు భోధనం. బాల నాగన్న అన్నారు. ఎంతో కష్టపడి రెవెన్యూ డివిజన్ ను బనగానపల్లెకు మార్చడం జరిగిందని బనగానపల్లె నియోజకవర్గం లో ఎంతో ఖనిజ సంపద కలిగి , ఎల్. ఎన్. టీ, జయ జ్యోతి, అల్ట్రాటెక్, దాల్మియా మొదలైన సిమెంట్ ఫ్యాక్టరీలను బనగానపల్లె మండలంలోని కొలింగుల మండలంలోని స్థాపించడం జరిగిందని ఆయన అన్నారు. బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన గడ్డ, బనగానపల్లె గడ్డ అని, ఆ గడ్డమీద జన్మించిన ప్రస్తుత మంత్రి గారు ఎంతో పుణ్యం చేసుకున్నారని ఆయన అన్నారు ఆయనతోపాటు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, రెడ్డిపల్లి ఓబులేసు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# డైవర్షన్ పాలిటిక్స్ మాని అభివృద్ధి గురించి ఆలోచించాలి

– వైఎస్ఆర్సిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి శశికళ, వైసిపి నాయకులు కృష్ణమోహన్



**హోళగుంద, ఫిబ్రవరి 08, ప్రజా జ్యోతి న్యూస్ –** రాష్ట్ర ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ ను మానుకొని రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించాలని,ప్రజా సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి శశికళ, వైసిపి నాయకులు కృష్ణమోహన్ హితవు పలికారు.ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడం మాని తిరుపతి లడ్డు కల్తీ జరిగిందని పూర్తిగా అవాస్తవమైన వార్తలు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు.ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రశ్నిస్తారన్న భయంతో డైవర్షన్ రాజకీయాలకు రాష్ట్ర ప్రభుత్వం తెర లేపిందని ఎద్దేవా చేశారు.సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా మహిళలకు ప్రతినెల మహాశక్తి పథకం ద్వారా నెలకు రూ.1500 రూపాయలు అందిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు.దీపం పథకం అమలు జరగడం లేదని అన్నారు.అదేవిధంగా నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామన్న హామీ ఏమైంది అని ప్రశ్నించారు. ఇవన్నీ అంశాలు ప్రజలకు గుర్తుకు రాకూడదని దురుద్దేశంతోనే డైవర్షన్ రాజకీయాలు చేస్తూ కాలం గడుపుతున్నారని విమర్శించారు.ఆలూరు నియోజకవర్గానికి జీవనాడి అయిన వేదవతి ప్రాజెక్ట్ పూర్తిచేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం లో రోడ్ల సమస్యను పరిష్కరించాలని అన్నారు. వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తుంగభద్ర నది ద్వారా ఎల్.ఎల్.సి కాలువకు తాగునీరు విడుదల చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, నాయకులు వెంకటేష్,తవాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్రం సందర్భంగా యోగానంద లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు







**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆదివారం 8వ తేదీ స్వాతి నక్షత్రం సందర్భంగా ఆళ్లగడ్డ మండలం పెద్ద కందుకూరు గ్రామంలో వెలిసిన శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో ఉదయం మైదుకూరు వాస్తవ్యులు దండు వెంకటేశ్వర్లు దంపతులు , భక్తులు చే స్వామి వారికి అభిషేకము విశేష పూల అలంకరణ జరిగినది. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు మరియు అన్నప్రసాద వితరణ పూజ ధాత చేతులు మీదుగా నిర్వహించి శ్రీరామదండు భజన సంఘం(పుల్లయ్య) భజన కార్యక్రమం నిర్వహించారు.

# ఈశ్వరుని ఆలయంలో వైభవంగా కలశ ప్రతిష్టాపన

పాల్గొన్న టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద గౌడ్



**హోళగుంద, ఫిబ్రవరి 08, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల కేంద్రంలోని ఈశ్వర స్వామి ఆలయ కలశ ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈ.గోవింద గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా ఆలయ పూజారులు, శివస్వాములు ఈ.గోవింద గౌడ్ ను శాలువా, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.అనంతరం భక్తులు, గ్రామ పెద్దలతో కలిసి ఆలయ అభివృద్ధి, గ్రామ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శంకరప్ప టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరన్ గౌడ్.,దిడ్డి నాగప్ప, దిడ్డి మల్లయ్య, రామాంజనేయులు సిద్దలింగప్ప గ్రామ పెద్దలు,శివ స్వాములు,భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కలశ ప్రతిష్టాపన వేడుకకు మరింత శోభ చేకూర్చారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక.

--40 ఏళ్ల ఆ కలయిక అపూర్వం





**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1985-86 సంవత్సరంలో 10 తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు తృతీయ ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా అత్యంత కోలాహలంగా నిర్వహించారు. పాఠశాల విద్యను పూర్తి చేసుకుని 40 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు మిత్రులందరూ పాఠశాలకు చేరుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దశాబ్దాల తర్వాత కలుసుకున్న స్నేహితులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వృత్తిరీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ, స్నేహం కోసం చదువుకున్న పాఠశాలకు చేరుకోవడం చాలా ఆనందంగా ఉందని, 40 ఏళ్ల తర్వాత తమ చిన్న నాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తోటి స్నేహితులకు పేరు పేరు నా పలువురు పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా హౌసి, లెమన్ స్పూన్ బకెట్ బాల్ వంటి ఆటలు ఆడి చాలా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో సేనాపతి కన్నబాబు,గొడే శేఖర్, ఎల్ ఐ సి బుజ్జి,గొడే బుజ్జి,గొంప రామకృష్ణ,గొంప లక్ష్మీనారాయణ, పడమటి పండు,బళ్ళ చంద్రమోహన్, గంటా రామకృష్ణ, కిల్లంపల్లి గున్నబాబు,పువ్వల స్వామి,గుబ్బల రాఘవ,దొడ్డి పైడిరాజు,గుద్దాటి ఆనందరావు,ఉడతా అప్పారావు, బోణం ఉమాదేవి, శేషవేణి, నర్సామాంబ, శ్యామల,శుద్దపల్లి లలిత, వట్టూరి విజయలక్ష్మి అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాలలో సందడి చేశారు

# దేశ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య పిలుపు

**పెద్దకడబూరు జనవరి 8 ( ప్రజా జ్యోతి ) :** కర్నూలు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మంత్రాలయం నియోజవర్గం మండల కేంద్రం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నియోజవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి బి .గిడ్డయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ , సుదర్శన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు. బిజెపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థల్ని లౌకికవాదాన్ని నిర్వీర్యం చేస్తూ దేశంలోని రైతులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రాక్షస పరిపాలన చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు నష్టం కలిగించే విధంగా 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా చేసి కార్మికుల హక్కులను హరించే విధంగా చేసిందని మరియు రైతులకు నష్టం కలిగించే వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ పరోక్షంగా నూతన వ్యవసాయం మార్కెటింగ్ విధానం పేరిట రైతుల పండించుకున్న ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రానీయకుండా రైతులకు నష్టం కలిగించేటట్లు చేస్తుందని వారు తెలిపారు ప్రస్తుతం నాలుగు లేబర్ కోడ్లు అమలు చేసే దిశగా ప్రయత్నం చేస్తుందని అదేవిధంగా సంక్షోభంలో ఉన్న వ్యవసా యాన్ని లాభసాటిగా చేయలేక రైతులకు నష్టం కలిగించే విధంగా





చేసింది 80% రైతులు వ్యవసాయ కూలీలు పూర్తిగా నష్టపోతు జీవనం సాగిస్తుంటే నాలుగు శాతం ఉన్న కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు మరియు అమెరికాతో మద్యంతర వాణిజ్య ఒప్పందం మనదేశ వ్యవసాయాన్ని రైతులను పూర్తిగా క్షణించేటట్లు చేస్తుందని గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీజీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి బిజీ రాంజీ పథకాన్ని ప్రవేశ పెట్టడం వలన వ్యవసాయ కూలీల కు ఉపాధి లేక ఎక్కువ శాతం వలసలు పోవలసి వస్తుందని వారు తెలిపారు కావున బిజెపి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా రేపు ఫిబ్రవరి 12న చేపట్టే సమ్మెలో జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ మండల గ్రామీణ ప్రాంతాలలో రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ కార్యదర్శి రంగన్న, పెద్ద కడుబూరు మండల కార్యదర్శి వీరేష్, పెద్దకడబూరు సహాయ కార్యదర్శిలు చంద్ర, తిక్కన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి టీ. థామస్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎం. రాజు, చిన్న కడుబూరు గిడ్డయ్య తదితరు నాయకులు పాల్గొన్నారు.

# అన్ని శాఖలలో ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలి!



**ఫిబ్రవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** అన్ని ప్రభుత్వ శాఖలలో ఏర్పడిన ఖాళీల మేరకు అన్ని శాఖలలో ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర రెడ్డి కోరారు. ప్రజల సంక్షేమం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలు ప్రభుత్వ ఉద్యోగుల సమర్ధ సేవలపైనే ఆధారపడి ఉన్నదని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, విధి నిర్వహణలో ఎదురయ్యే అనేక సమస్యలను తట్టుకొని ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం సేవలందిస్తున్నారని, ఈ నేపథ్యంలో, ప్రభుత్వ ఉద్యోగుల కష్టనష్టాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికాబద్ధమైన నియామకాలు, పదోన్నతులు, జీతభత్యాలు మరియు సంక్షేమ పథకాలు అమలు చేయవలసిన అవసరం ఉందని వివరించారు. శాస్త్రీయ ప్రాతిపదికన అన్ని శాఖలలో ప్రత్యక్ష నియామకాలు చేపట్టాలని, ప్యానెల్ సంవత్సరం వారీగా అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రత్యేక డిపార్ట్మెంటల్ సర్వీస్ రూల్స్ రూపొందించాలని, అన్ని శాఖలలో పని చేస్తున్న టీచింగ్ మరియు నాన్-టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులని రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో కాంట్రాక్టు విధానం మరియు అవుట్‌సోర్సింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, అలాగే కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ప్రస్తుతం అవుట్‌సోర్సింగ్ ద్వారా పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన జీతం సూత్రం ప్రకారం, సంబంధిత కేడర్‌కు వర్తించే పేస్కేలు మరియు అలవెన్సులు చెల్లించాలని, నియమిత కాలపరిమితిలో పే రివిజన్ కమిషన్ ఏర్పాటు చేసి ఉద్యోగుల జీతభత్యాలను సవరించాలని కోరారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్య సేవల విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కుటుంబానికి గృహ నిర్మాణం కొరకు కనీసం ఐదు సెంట్ల స్థలం కేటాయించాలని, విద్యాహక్కు చట్టం, నూతన జాతీయ విద్యా విధానంలో భాగమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష విషయంలో చట్ట సవరణ చేసి, ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం, సెర్ఫ్ (వెలుగు), కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు తదితర సొసైటీ పరిధిలో 10 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న ఉద్యోగులందరి సర్వీసును క్రమబద్ధీకరించి, వారిని సంబంధిత ప్రభుత్వ శాఖలలో విలీనం చేయాలని కోరారు. ఈ విషయాలపై ఆదివారం సంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపామని తెలిపారు.

## శివరాత్రి సందర్భంగా అగస్త్యేశ్వరాలయంలో ఏర్పాట్లకు సంబంధించి కరపత్రముల విడుదల



**ఫిబ్రవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారము శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్నటువంటి మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రములను ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి కే.వి. రమణ ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి పాలకమండలి సభ్యులు మరియు అర్చకులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి,ఆలయ చైర్మన్ ఆలయ మర్యాదలతో మహాశివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది ఆలయ అభివృద్ధి అలాగే మహాశివరాత్రి ఉత్సవాల గురించి వివరించడం జరిగింది. ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహాయ సహకారములు అందిస్తానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని ఆలయ కార్యనిర్వాహకులు తెలియజేశారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో పండ్లు పంపిణీ



**ఫిబ్రవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ప్రముఖ వైద్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా 2 వందల మంది రోగులకు ఉచితంగా పండ్లు పంపిణీ చేసామని రోటరీ క్లబ్ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ కుటుంబ సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ రోటరీ క్లబ్ సేవలు ఆదర్శనీయమని రోటరీ సేవలలో పాల్గొనే అవకాశం నాకు కల్పించినందుకు ప్రభుత్వ వైద్యశాలలో ఇటువంటి సేవలు చేయడం అభినందనీయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విశ్వే విద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గండ్లూరు శ్రీధర శర్మ, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నరసింహ, రొటేరియన్ గుర్రం రామకృష్ణ, శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ఉపాధ్యక్షులు ఎం విష్ణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ కాటసాని రామిరెడ్డి



**కోవెలకుంట్ల (బనగానపల్లె )ప్రజా జ్యోతి (పిబ్రవరి )= 8యస్ భాస్కర్ (విలేఖరి )** బనగానపల్లె నియోజకవర్గలోని చెర్లొకొత్తూరు గ్రామ సర్పంచ్ ఒంటెద్దు చిన్నపరెడ్డి గారి తల్లి ఒంటెద్దు ఆది లక్ష్మమ్మ మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు,అవుకు మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి గారు ఈకారిక్రమంలో వై సీ పీ అభిమానులు పెద్దఎత్తున పాల్గోన్నారు

## లేబర్ కోడ్స్ రద్దు కొరకు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### ఫ్యాక్టరీ కార్మికులకు హమాలీలకు : సిఐటియు పిలుపు



**డోన్ ప్రజా జ్యోతి :**లేబర్ కోడ్స్ రద్దు కొరకు ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు సీనియర్ నాయకులు పి.రామాంజనేయులు, మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య ఫ్యాక్టరీ కార్మికులకు హమాలీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం కోట్లవారిపల్లె ఇండస్ట్రియల్ ఏరియాలో కార్మికులకు సమ్మె కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాలరాసి కార్పొరేట్ల ఒత్తిడితో వారికి అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తెచ్చింది అన్నారు. 21 11 2025వ తేదీ నుండి దేశవ్యాప్తంగా లేబర్ కోడ్స్ అమలులోకి వచ్చాయని పార్లమెంటులో తెలుగుదేశం జనసేన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు లేబర్ కోడ్స్ కు మద్దతుగా నిలబడి కార్మిక ద్రోహులుగా మిగిలిపోయాయాని దేశంలో కేరళ రాష్ట్రం ఒకటే కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేసేది లేదని కార్మికుల పక్షాన నిలబడిందన్నారు. లేబర్ కోడ్స్ వల్ల యూనియన్లు పెట్టుకునే హక్కు,వేతనాలపై బేరసారాలు ఆడే హక్కు, సమ్మె చేసే హక్కు,8 గంటల పని విధానం తదితర కార్మిక హక్కులు హరిచబడతాయని యజమానులు ఇచ్చిందే తీసుకోవాలని యాజమాన్యాల దయా దాక్షిణ్యాలపై కార్మికుల బ్రతుకులు ఆధారపడతాయని కార్మికులను నయా బానిసలుగా మార్చే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని లేబర్ కోడ్స్ రద్దు తప్ప కార్మిక వర్గానికి మరో మార్గం లేదని అందుకే ఫిబ్రవరి 12న జరిగే సమ్మె లో ప్రతి కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధు నాయుడు,ధర్మవరం శ్రీను, లోకనాథ్,పరమేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గుడాల గోపిపై సాగుతున్న ప్రచారం రాజకీయ దురుద్దేశమే -- యడ్ల తాతాజీ.


### ఇంచార్జి మార్పు అంటూ జరుగుతున్న వార్తల్లో వాస్తవం లేదు.

### గుడాల గోపి నాయకత్వానికే నియోజకవర్గ ప్రజల మద్దతు.



**పోడూరు ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జి గుడాల గోపాలకృష్ణ (గోపి)పై ఇటీవల కొందరు కావాలనే చేస్తున్న ప్రచారాలు పూర్తిగా అవాస్తవమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ,, మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు యడ్ల తాతాజీ స్పష్టం చేశారు.ఇంచార్జిని మార్చాలంటూ జరుగుతున్న ప్రచారం వెనుక రాజకీయ కుట్ర స్పష్టంగా కనిపిస్తోందని ఆయన మండిపడ్డారు.పోడూరు మండలంలోని ఎనిమిది గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలు జరగలేదని, కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ కొందరు తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పెనుమాదం, వేడంగి, కొమ్ముచిక్కాల, జిన్నూరు, అప్పన్న చెరువు, వద్దిపర్రు, రావిపాడు, మట్టపర్రు గ్రామాలకు గుడాల గోపి వెళ్లలేదన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఆయన పేర్కొన్నారు. ప్రత్యక్ష పర్యటనలు జరగకపోయినా, పార్టీ వ్యవహారాలపై గుడాల గోపి నిరంతరం పర్యవేక్షణ చేస్తు న్నారని తెలిపారు.పార్టీని బలహీనపర్చాలనే ఉద్దేశంతోనే ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని యడ్ల తాతాజీ ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలకొల్లు నియోజకవర్గ ప్రజలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు గుడాల గోపి నాయకత్వానికే బలమైన మద్దతు ఇస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడిపై కావాలనే రాద్ధాంతం సృష్టిస్తున్నారని అన్నారు. ఇలాంటి అవాస్తవ ప్రచారాలను కార్యకర్తలు, ప్రజలు నమ్మవద్దని పిలుపునిస్తూ, పార్టీ ఐక్యతను దెబ్బతీయాలనే ప్రయత్నాలను వైఎస్ఆర్సిపి శ్రేణులు సమైక్యంగా తిప్పికొట్టాలని ఆయన కోరారు.

## ఏలేశ్వరంలో రజక సోదరులు నిర్వహించుకుంటున్న బల్లల పండుగ (మడివాల మాచయ్య జయంతి/ఉత్సవాలు) వేడుకకు హాజరైన వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ముద్రగడ



**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి రిపోర్టర్ :** ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిదిగా హాజరైనారు ఈ సందర్భంగా ఆయనకు రజక సంఘం నాయకులు మరియు స్థానిక కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గిరిబాబు రజక సోదరుల ఆరాధ్య దైవం పార్వతిపరమేశ్వరులకు నమస్కరించి భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు... అనంతరం రజక సోదరుల ఐక్యతను అభినందిస్తూ, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ వేడుకలో ఏలేశ్వరం పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శిడగం వెంకటేశ్వరరావు ఏలేశ్వరం పట్టణస్థాయి వార్డు కన్వీనర్లు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు రజక సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# రైతన్ననే మోసం చేశారు




**కుక్కునూరు,ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 8 :** రైతే రాజు అంటారు.ఆ రాజునే మోసం చేస్తారు కొందరు.ఎంతలా అంటే విత్తనం నాటి నప్పటినుంచి పంట అమ్మేవరకు కూడా రైతు మోసపో తూనే ఉంటాడు .ఎలా అంటే తనకు తాను కాకుండా తానే నమ్మిన దుకాణాల్లో,వ్యాపారుల దగ్గర మోసపోతుంటాడు.రైతు అధికార పక్షంలో ఎప్పుడూ ఉండడు,ఎప్పుడూ ప్రతి పక్షం లొనే ఉంటాడు.ఎందుకంటే తన పంటకోసం పోరాటం చేస్తూనే ఉంటాడు కాబట్టి.కడుపుకు అన్నం పెట్టే రైతునే మోసం చేశాడు ఓ ఘరానా దుకాణం వ్యాపారి.కుక్కునూరు మండలంలోని తెలంగాణకు దగ్గరలో ఉన్న ఓ పురుగు మందుల దుకాణదారుడు ఓ రైతుకు కాలం చెల్లిన( ఎక్స్ పైరి)మందును అంటగట్టాడు.ఇక్కడ రైతును ఎంతలా మోసం చేశాడంటే,ఏకంగా మందు తయారు తేదీని,ముగింపు తేదీని కూడా బిల్ పై మార్చి రైతుకు అంటగట్టాడు.సాధారణంగా గ్రామాల్లో ఉన్న రైతులకు మందు తయారీ,ముగింపు తేదీలపై అంత దృష్టి ఉండదు.బిల్ లో మాత్రం తయారు తేదీని,ముగింపు తేదీని పెంచి రాసి విక్రయించారు.ఆ బిల్ రాసిన తేదీకి,ఆ మందుకు కాలం ముగిసింది.ఇలా ఎక్స్ పైరి డేట్ ముగిసిన మందులు,నాసిరకం మందులు వల్ల రైతుల పంట దిగుబడి తగ్గి రైతులు అప్పుల్లో మునుగుతున్నారు.ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మరింత లోతైన సమాచారం రెండు రోజుల్లో మీ ప్రజా జ్యోతి" పత్రికలో మీ ముందుకు.

## నమో నారసింహా.. నమో నమః

### స్వాతి నక్షత్రం సందర్భంగా నరసింహ స్వామి కి ప్రత్యేక పూజలు



**ఫిబ్రవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** నమో నారసింహ.. నమో నమః అంటూ ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్త పీఠం సత్యనారాయణ స్వామి వారి ఆలయంలోని సుదర్శన నరసింహ స్వామి వారికి, పట్టణంలోని సినీ హబ్ సమీపంలో, మండలంలోని నరసింహాపురంలో వున్న శ్రీ మహాలక్ష్మి సమేత నరసింహ స్వామి వారి ఆలయంలోనూ భక్తుల స్మరణతో మార్మోగాయి. ఆదివారం నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం స్వామి, అమ్మవార్ల కు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలంకరణ, పూజలు, మహా నివేదనం, మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం అందజేశారు.

## 1986-87 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనా కార్యక్రమం



**చాగలమర్రి ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి న్యూస్:** చాగలమర్రిలో అపురూప దృశ్యం ఆవిష్కృతమైంది. 38 ఏళ్ల క్రితం వీడ్కోలు పలికిన నేస్తాలు మళ్ళీ ఒక్కటయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1986-87 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.?సుదీర్ఘ కాలం తర్వాత కలుసుకోవడంతో మిత్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్ననాటి ముచ్చట్లు, తరగతి గది జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. తమ ఎదుగుదలకు కారణమైన గురువులను మర్చిపోలేదు. వారికి పాదాభివందనాలు చేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జీవయ్యతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు కైప మధుసూదన్ శర్మ, శివారెడ్డి, కృష్ణయ్య, కర్నాటి వెంకటరెడ్డి, డ్రాయింగ్ టీచర్ నరసింహులు పాల్గొన్నారు. గురువుల ఆశీస్సులు తీసుకున్న విద్యార్థులు, పాఠశాల రుణం తీర్చుకుంటామని తెలిపారు.?ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు కరిముల్లా, మధు, కిరణ్ కుమార్, జిఎం భాష, చెలువయ్య, సత్యబాబు తదితరులు పాల్గొని నాటి మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు.

# ప్రభుత్వ నిర్ణయం స్వాగతనీయం.. కానీ పెండింగ్ క్లైమ్స్ వెంటనే చెల్లించాలి - సిఐటియు.

ఏలూరు జిల్లా భవన నిర్మాణ కార్మికుల జిల్లా కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు హర్షం వ్యక్తం చేస్తూనే కొన్ని డిమాండ్లు చేశారు.

పెండింగ్‌లో ఉన్న అన్ని క్లైమ్స్‌కు సంబంధించిన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి.



**ఫిబ్రవరి.. 8 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్మిక శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని ప్రకటించడం పట్ల ఏలూరు జిల్లా భవన నిర్మాణ కార్మికుల జిల్లా కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు హర్షం వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా సంక్షేమ పథకాలు అందక భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కీలక డిమాండ్లు ఈ సందర్భంగా కొండలరావు కార్మికుల పక్షాన ప్రభుత్వం దృష్టికి పలు అంశాలను తీసుకువచ్చారు:పెండింగ్ నిధుల విడుదల 2019 నుండి ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న అన్ని క్లైమ్స్‌కు సంబంధించిన నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి.

సహజ మరణం – బీమా పెంపు: గతంలో సహజ మరణానికి రూ. 2 లక్షలు అందజేసేవారని, దానిని ప్రస్తుత ప్రభుత్వం రూ. 60 వేలకు తగ్గించడం నిరాశాజనకమని పేర్కొన్నారు. దీనిని తిరిగి రూ.2 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

ప్రమాద బీమాపై స్పష్టత: ప్రమాదవశాత్తూ మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు గతంలో రూ. 5 లక్షల బీమా ఉండేదని, ప్రస్తుత ప్రకటనలో దీనిపై స్పష్టత లేకపోవడం ఆందోళనకరమని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లుగా రూ. 5 లక్షల బీమాను కొనసాగించాలని కోరారు.

పెన్షన్ సౌకర్యం: 60 సంవత్సరాలు దాటిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో ములగలంపల్లి మదర్ తెరిసా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు మడకం కృష్ణ, ఉపాధ్యక్షుడు పల్లంటి రాంబాబు, జీలుగుమిల్లి అల్లూరి సీతారామరాజు భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ముంగ మురుగు రాజు, మరియు యూనియన్ నాయకులు మునకాల సాయికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న పట్టణ సీఐ యుగంధర్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆదివారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. టౌన్ సీ.ఐ యుగంధర్ మాట్లాడుతూ రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్.ఐ లు షేక్ నగీన, శ్రీనివాస గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శివ స్వామి ప్రదీప్ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కంబదూరు మండల డీలర్లు..



**కంబదూరు ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కుందుర్పి మండలంలోని కరిగానపల్లి గ్రామంలో కంబదూరు మండల కేంద్రంలోని రైస్ గోడౌన్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న ప్రదీప్, శివ స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కంబదూరు మండల డీలర్లు కంబదూరు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, ఉపాధ్యక్షుడు మారుతి, మండల డీలర్లు పాల్గొన్నారు.

# నేటి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

– జిల్లా రెవెన్యూ అధికారి

**ఫిబ్రవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఈనెల 09వ తేదీన సోమవారం వై ఎస్ ఆర్ కడప జిల్లా సభా భవన్ లో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి మంత్రులు, సెక్రటరీలు, హెచ్ఓడిల కాన్ఫరెన్స్ కారణంగా...జిల్లాల నుండి వర్చువల్ విధానం లో ఈ కాన్ఫరెన్స్ నకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, హెచ్ఓడిలు అందరూ కలెక్టరేట్ లో హాజరవుతారని అందువలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని, ఎవరు అర్జీలు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రాకూడదని తెలిపారు. కాన్ఫరెన్స్ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలోపిజిఆర్ఎస్ రద్దు చేయడం జరిగిందని తెలిపారు. సోమవారం ఉదయం 10:30 గంటల నుండి రోజంతా నిర్వహించబడే కాన్ఫరెన్స్‌లో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మరియు అన్ని శాఖల హెచ్ఓడిలు కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో పాల్గొననున్నారు. డివిజన్ స్థాయిలో సంబంధిత ఆర్డీవోల ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి అధికారులు, మండల స్థాయిలో తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర అధికారులు తమ తమ కార్యాలయాల నుండి వర్చువల్ విధానంలో పాల్గొనవలసి ఉంటుంది. స్వర్ణ గ్రామాలు మరియు స్వర్ణ వార్డులలో సంబంధిత సచివాలయ సిబ్బంది సచివాలయాల నుంచే ఫిజికల్‌గా హాజరై కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం

-- ఇర్ఫాన్ బాషా

ప్రొద్దుటూరు నియోజకవర్గం । రాజుపాలెం మండలం । తొండలదిన్నె గ్రామాలు

ఉపాధి హామీ పథకం పేదలకు జీవనాధారం

రాష్ట్రాలపై 40 శాతం భారం -- పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

మహాత్మా గాంధీ" పేరు తొలగింపు గాంధీజీకి అవమానం

గ్రామ్ జీ చట్టానికి కాంగ్రెస్ పూర్తి వ్యతిరేకత



**ఫిబ్రవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కార్యక్రమం నిర్వహణ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా హాజరై గ్రామీణ శ్రామికులతో నేరుగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు ప్రాణాధారం అని, కోట్లాది గ్రామీణ కుటుంబాలకు జీవన భరోసా కల్పించిన పథకం ఇదని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు.గతంలో ఉపాధి హామీ పథకంలో శ్రామికుల కూలీల ఖర్చును కేంద్ర ప్రభుత్వం 100 శాతం భరించేదని, పరికరాలు, రవాణా, పనుల నిర్వహణకు సంబంధించిన ఇతర ఖర్చులను కూడా 75 శాతం వరకు కేంద్రమే అందించేదని ఇర్ఫాన్ బాషా గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానంలో కూలీలు మరియు పనుల నిర్వహణకు సంబంధించిన మొత్తం ఖర్చులు కలిపి 60 శాతం మాత్రమే కేంద్రం భరిస్తుందని, మిగిలిన 40 శాతం ఖర్చును రాష్ట్రాలు తప్పనిసరిగా భరించాల్సిన పరిస్థితిని సృష్టించిందని విమర్శించారు.రాష్ట్రాలపై నేరుగా 40 శాతం భారం మోపడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంపై ఆసక్తి తగ్గుతుందని, దాంతో ఈ పథకం సహజంగానే నిర్వీర్యమై కనుమరుగయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఇదంతా ఉపాధి హామీ పథకాన్ని మెల్లగా చంపే కేంద్ర ప్రభుత్వ వ్యూహాత్మక కుట్రగా అభివర్ణించారు. అంతేకాకుండా మహాత్మా గాంధీ పేరు ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టం నుంచి “గాంధీ” అనే పేరును తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఇర్ఫాన్ బాషా తీవ్రంగా ఖండించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ పేరును పథకం నుంచి తొలగించడం ద్వారా బీజేపీ ప్రభుత్వం గాంధీజీకి, స్వాతంత్ర్య ఉద్యమానికి ఘోర అవమానం చేస్తోందని అన్నారు. ఇది కేవలం పేరు మార్పు కాదు, గాంధీ సిద్ధాంతాలను, పేదల హక్కులను చెరిపివేయాలనే రాజకీయ ఉద్దేశంతో చేసిన చర్యగా అభివర్ణించారు. గ్రామాలకు ఏ పనులు కావాలన్న నిర్ణయాధికారం గ్రామసభలకే ఉండాలని, ఢిల్లీ నుంచి నిర్ణయాలు రుద్దే గ్రామ్ జీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మౌన మద్దతు ఇస్తున్నారని, అలాగే జగన్మోహన్ రెడ్డి కూడా ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం గట్టి ఉద్యమం చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా పునరుద్ధరించే వరకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమం ఆగదని, గ్రామీణ ప్రజలు ఈ చట్టాన్ని రక్షించుకునేందుకు ఉద్యమానికి సిద్ధం కావాలని ఇర్ఫాన్ బాషా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధి శ్రామికులు, రాజుపాలెం మండల అధ్యక్షుడు అబ్దుల్ రషీద్, సెక్రెటరీ ఎల్లయ్య, కాంగ్రెస్ నాయకులు చింతకుంట నన్నే బా, షేక్ మౌలాలి, ఖాలందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ పేరుతో మతవిశ్వాసాలపై రాజకీయ దాడి.

వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు.

ఆధారాలు లేకుండా చంద్రబాబు పవన్ వ్యాఖ్యలు బాధ్యతారాహితం.

టీటీడీ నిధులతో దేవాలయాల నిర్మాణాన్ని విస్మరించారా?.

**పోడూరు ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి న్యూస్ :** పవిత్రమైన తిరుమల శ్రీవారి లడ్డూను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ హిందూ ధర్మంపై దాడి చేయడం అత్యంత ఖండనీయం అని వైఎస్ఆర్సిపి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు జోగాడ ఉమామహేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. భక్తుల విశ్వాసాలకు ప్రతీక అయిన తిరుమల ప్రసాదాన్ని రాజకీయ అంశంగా మార్చడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు.మూడు పార్టీల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా అంటూ, ఎలాంటి ఆధారాలు లేకుండా తిరుమల లడ్డూ తయారీలో అనుచిత రసాయనాలు వాడుతున్నారంటూ వ్యాఖ్యలు చేయడం పూర్తిగా అసత్యమని ఆయన మండిపడ్డారు. అధికారంలో ఉండి కూడా ప్రతిపక్ష ధోరణిలో వ్యవహరిస్తూ, పవిత్ర ప్రసాదంపై పదే పదే మాట్లాడటం ద్వారా హిందూ సమాజ మనోభావాలను గాయపరుస్తున్నారని ఆరోపించారు.తిరుమల వంటి విశ్వాస కేంద్రాన్ని రాజకీయ కూలంకషంగా వాడుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.



హిందూ ధర్మాన్ని గౌరవిస్తామని చెప్పుకునే నాయకులే భక్తుల నమ్మకాలను దెబ్బతీసేలా వ్యవహరించడం విచారకరమన్నారు.గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను హిందూ సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ అనేక దేవాలయాల నిర్మాణం, అభివృద్ధికి వినియోగించారని గుర్తు చేశారు. టీటీడీ నిధులను పారదర్శకంగా ఉపయోగిస్తూ ధార్మిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించారని తెలిపారు. అలాంటి ప్రభుత్వంపై, హిందూ ధర్మాన్ని గౌరవించిన నాయకత్వంపై విమర్శలు చేయడానికి చంద్రబాబు, జనసేనకు నైతిక హక్కు లేదన్నారు.ఈ మొత్తం వ్యవహారంపై మూడు పార్టీల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మౌనం పాటించడం అనేక అనుమానాలకు తావిస్తోందని జోగాడ ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. చంద్రబాబు--పవన్ వ్యాఖ్యలపై ఇటు టీడీపీ, అటు జనసేన కార్యకర్తలు, అభిమానులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హిందూ ధర్మం, భక్తుల విశ్వాసాలతో చెలగాటం ఆడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.హిందూ దేవాలయాలపై గత పాలనలో జరిగిన దాడులు మరిచిపోలేదు2014--19 మధ్య టీడీపీ--బీజేపీ--జనసేన ప్రభుత్వ హయాంలో అనేక ప్రాంతాల్లో హిందూ దేవాలయాలు కూల్చివేతలకు గురైన చరిత్రను ప్రజలు ఇంకా మరిచిపోలేదని జోగాడ ఉమామహేశ్వరరావు గుర్తు చేశారు. అప్పట్లో జరిగిన ఆలయ విధ్వంసాలపై మౌనంగా ఉన్న పవన్ కళ్యాణ్ నేడు హిందూ ధర్మ రక్షకులుగా నటించడం విడ్డూరంగా ఉందన్నారు.

# మైదుకూరులో అసాంఘిక కార్యకలాపాలపై జల్లెడ పడుతున్న పోలీసులు!





**ఫిబ్రవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు పట్టణం లో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాలు సేవించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలపై అనుమానిత ప్రాంతాలపై పోలీసులతో కొనసాగుతున్న దాడుల స్పెషల్ డ్రైవ్, అత్యాధునిక డ్రోన్ కెమెరాల నిఘా. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక. గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మరియు డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ సి.ఐ కె .రమణా రెడ్డి ఆధ్వర్యంలో మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్ మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. సోమవారం ప్రొద్దుటూరు రోడ్డు, జగనన్న కాలనీ, కొత్త బైపాస్, నంద్యాల రోడ్డు, ఇండస్ట్రియల్ ప్రాంతం, ఇందిరమ్మ కాలనీ, వెంకట సుబ్బయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాలతో పట్టణంలోని అనుమానిత ప్రాంతాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జల్లెడ పట్టడం జరుగుతుందని మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్ష.

డిఎస్పి.రవిబాబు చేతుల మీదుగా పదవ తరగతి మోడల్ పరీక్ష క్వశ్చన్ పేపర్ విడుదల.

విద్యార్థులలో భయం వెళ్లగొట్టేందుకే ఈ మోడల్ పరీక్ష.

నేటి విద్యార్థులే రేపటి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి..





**కళ్యాణదుర్గం : ఫిబ్రవరి 8,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.** : కళ్యాణదుర్గం పట్టణంలోని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి మోడల్ పరీక్షకు 350 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగింది.ఈ సంద ర్భంగా డిఎస్పి రవిబాబు గారు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతరాయుడు మాట్లాడుతూ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి మోడల్ పరీక్ష ను రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులలో భయం వెళ్ళగొట్టేందుకు పబ్లిక్ పరీక్షల కంటే ముందు నిర్వహించడం జరుగుతా ఉంది అన్నారు.10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళ్తున్న విద్యార్థులు చాలామందిలో భయం వెంటాడుతూ ఉంటుంది ఆ భయాన్ని పోగొట్టి విద్యార్థులు పరీక్షలను ఫ్రీగా రాసే విధంగా ముందస్తుగా ఇలాంటి పదవ తరగతి మోడల్ పరీక్షలు పెట్టడం వలన విద్యార్థులలో భయం వెళ్లిపోతుందని తెలిపారు.ఇప్పుడున్న విద్యార్థులే రేపటి సమాజాన్ని మార్చే పౌరులుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉందని తెలిపారు.ఈ సమాజాన్ని ఒక విద్యార్థి మార్చగలడు,ఈ సమాజాన్ని ఒక పెన్ను మార్చగలదు ఈ సమాజాన్ని ఒక పుస్తకం మార్చగలదు ఈ సమాజాన్ని ఒక టీచర్ మార్చగలడు అని గతంలో మేధావులు చాలా మంది చెప్పేవారన్నారు.ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు కూడా ప్రస్తుత విద్యాభ్యాసంలోనే చదువుతోపాటు ఈ సమాజంలో జరుగుతున్న అవినీతిని కూడా ఏదైనా తప్పులు కానీ మనం ప్రశ్నించడం నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.2026లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం మన జిల్లా ప్రథమ స్థానంలో ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ప్రతి ఒక విద్యార్థులు కూడా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎటువంటి భయం లేకుండా ప్రశాంతంగా రాయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ మురళి రజిని నాయకులు మోహన్ మనోజ్ సన్నీ జగదీష్ గురు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు అమ్మవారి శాలలో గీతా జ్ఞాన ప్రవచన కార్యక్రమం




**ఫిబ్రవరి 8 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : బ్రహ్మశ్రీ డాక్టర్ యల్.వి. గంగాధర శాస్త్రి స్థానిక మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవస్థానం (అమ్మవారిశాల)లో శనివారం, ఆదివారం జరిగిన గీత జ్ఞాన యజ్ఞం ప్రవచనాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన నిత్య జీవితంలో భగవద్గీత గురించి ఆయన ప్రవచనాల ద్వారా తెలియజేస్తూ భగవద్గీత కేవలం ఒక మతగ్రంథం మాత్రమే కాదని, అది ఒక జీవన మార్గదర్శి, మనిషి ఒత్తిడి లో ఉన్నప్పుడు నిర్ణయాలు తీసుకోలేనప్పుడు లేదా జీవితంపై నిరాశ కలిగినప్పుడు సరైన మార్గాన్ని చూపే మానసిక శాస్త్రమే భగవద్గీత అని వివరించారు. ధర్మాన్ని రక్షించు, అది నిన్ను రక్షిస్తుందనే సందేశంతో పాటు, మనిషి తనలోని అజ్ఞానాన్ని వీడి ఎలా జీవించాలో భగవద్గీత నేర్పిస్తుంది అని తెలిపారు. భగవద్గీత ప్రతి ఒక్కరి ఇంట్లో వుంచుకొని ప్రతి రోజు ఒక శ్లోకాన్ని చదివి ప్రతి ఒక్క హిందువు ఆచరించాలని సూచించారు. అన్యమతం కన్నా స్వధర్మమే మిన్న అన్న విషయాన్ని హిందువులకు అందరికి అర్థమయ్యేలా వివరించారు. ప్రతి ఒక్క మాతృమూర్తి తన పిల్లలకు రోజు కొంత సమయాన్ని కేటాయించి మన సంస్కృతి, సాంప్రదాయం, ధర్మం గురించి వివరించి వారు ధర్మమార్గంవైపు నడిచేలా పిన్న వయస్సు నుంచి అమ్మ తొలి విద్యాభోదన చేయాలని వివరించారు. ప్రతి ఒక్క దేవాలయ ప్రాంగణంలో భగవద్గీత అందరికి వినిపించేలా ప్రతిరోజు ఉండాలని సూచించారు. కష్ట సుఖాలలోనూ ధర్మాన్ని వీడకుండా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు విరివిగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు. అనంతరం ఆర్యవైశ్య సభ వారు యల్. వి. గంగాధర్ శాస్త్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రాంమ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు జొన్నల గడ్ల రవీంద్రబాబు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెంకొండు ప్రతాప్, కోశాధికారి జాలాది పరమేశ్ పర్యవేక్షించి భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షణ నిర్వహించారు.

# డీఈవో డిప్యూటీ డీఈవోలపై కేసు నమోదు చేయాలి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :** కడప లో అన్నమయ్య విగ్రహం సమీపంలో ఉన్న మున్సిపల్ హైస్కూల్ మెయిన్ పాఠశాలలో ఇంచార్జి హెడ్మాస్టర్ గా పని చేస్తున్న జమీమియ సుందరం అధికారుల ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చూశామని ఆమె ఆత్మహత్యాయత్నానికి కారణం అయిన జిల్లా విద్యాశాఖ అధికారుల పై కేసు నమోదు చేసి ప్రభుత్వం వారిని సస్పెండ్ చేయాలని ఉఫీ× జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దు.రాహుల్ తెలిపారు.ఆదివారం ఆర్కే నగర్ నందు ప్రజా సంఘాల కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరం మున్సిపల్ మెయిన్ హైస్కూల్ లో ఇంచార్జి హెడ్మాస్టర్ జమీమియ సుందరం డీఈవో శంషుద్దీన్,డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి లు పని ఒత్తిడినే కారణమని ఆడియో విడుదల చేసి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందని అన్నారు. ఆమె ఆత్మహత్యాయత్నానికి కారకులైన అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఆమె తండ్రి పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన తెలిసి కొంత మంది తెలియక మరికొంత మంది ఇలా ఒత్తిడి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న సంఘటనలు చూస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇంచార్జి హెడ్మాస్టర్ ఆత్మహత్యాయత్నం కేసును సీరియస్ గా తీసుకొని సమగ్ర విచారణ జరిపి సంబంధిత వారిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని లేకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో ఉఫీ× జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బా.నరసింహులు,సహాయ కార్యదర్శి ఎస్కే.ఆదిల్,జిల్లా కమిటీ సభ్యులు విశ్వనాథ్, రాఖీ× నాయకుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుని మృతి ఘటనలో వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్




**బ్రహ్మంగారిమఠం – ప్రజా జ్యోతి ఫిబ్రవరి 8 :** బ్రహ్మంగారి మఠం లో స్వామివారి దర్శనార్థం కాణిపాకం నుండి వచ్చిన భక్తుడు వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందాడు అనే ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం వారు స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి దర్శనార్థం కాణిపాకం నుండి వచ్చిన భక్తుడు స్పృహతప్పి పడిపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు బాధితుడిని బ్రహ్మంగారిమఠంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు కానీ సిబ్బంది కానీ ఎవరు అందుబాటులో లేకపోవడంతో బాధితుడిని మైదుకూరు కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందడం చాలా బాధాకరం అని వారు అన్నారు. భక్తుడు మృతి ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బంది, విధులకు హాజరు కాని సిబ్బంది పై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిత్యం భక్తులు మండల కేంద్రానికి వస్తారని అలాంటి భక్తుల కు వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యశాఖ అధికారులు వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

# విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి) :** బద్వేల్ పట్టణంలో శ్రీ రాచపుడి నాగభూషణం డిగ్రీ ఢ పీజీ కళాశాలలో నేడు పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి రాచపుడి వెంకట సాయి కృష్ణ పాల్గొని శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయడానికి కళాశాల యాజమాన్యం ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరం నిర్వహించామని పుష్పగిరి ఆసుపత్రి అధికారి డా!!సూర్యప్రకాష్ తెలిపారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు డా!! మనశ్విని పాల్గొని దాదాపు 200 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటిచూపు లోపాలు, ముత్యబిందు (కాటరాక్ట్), గ్లాకోమా, రెటినా సంబంధిత సమస్యలు, షుగర్ వల్ల వచ్చే కంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అవసరమైన వారికి మందులు, కళ్ళద్దాలను ఉచితం గా పంపిణీ చేశారు.శస్త్రచికిత్స అవసరమైన రోగులను పుష్పగిరి కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని, క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమం లో రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వినోద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బాల ఓబులేసు, పారామెడికల్ ఇంచార్జి షాహిన, ×ూూజ కోఆర్డినేటర్ డా. అశోక్, ×ు× కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు, రామసుధ , పారామెడికల్ విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాకు ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకోవాలి






- కేంద్రబడ్జెట్ లోని ప్రతిపాదనలపై లేవనెత్తిన చింతాడ
- ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుకు ఆమదాలవలస భౌగోళికంగా అనుకూలం
- యువతకు మెరుగ్గా ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు లభిస్తాయి
- వంశధార ప్రాజెక్టు పై నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్రం
- ఒడిశా తో చర్చలు జరిపి సమస్య పరిష్కరించాలి
- జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికి చేసింది ఏమీ లేదు
- వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:**కేంద్ర బడ్జెట్ లో ప్రతిపాదించిన పలు ప్రభుత్వ రంగ సంస్థలను శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేయాలని వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ కు సమర్పించిన బడ్జెట్ లో కొన్ని కొత్త ప్రభుత్వ రంగ సంస్థల స్థాపనకు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. అందులోభాగంగా యూనివర్సిటీ టౌన్ షిప్-5 , నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మా సూటికల్ ఎడ్యుకేషన్ మరియు రీసెర్చ్-3 , రీజనల్ మెడికల్ హబ్ -5 , ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద ,నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పటల్ ,ఇండియా సెమీ కండక్టర్ మిషన్ 2.0 ఈ సంస్థల స్థాపనకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. శ్రీకాకుళం జిల్లా వాసి కేంద్ర మంత్రి అయినటువంటి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ ప్రభుత్వ రంగ సంస్థ లో ఏదైనా ఒక సంస్థను ఈ జిల్లా భౌగోళిక పరిస్థితులకు అనుకూలమైనది కనుక ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వ రంగ సంస్థలు ఆమదాలవలస నియోజకవర్గంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ప్రభుత్వ రంగ సంస్థల రావటం వలన, యువతకు, ప్రజానీకానికి ఉపాధి కల్పించే విధంగా ఉంటుందని, వలసలు వెళ్లే వారి సంఖ్య తగ్గుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లాకు సుమారు2,50,000 ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందే అవ కాశం ఉందన్నారు.అలాగే కిడ్నీ ప్రభావితమైన ఉద్దానం ప్రాంతానికి ఇంటింటికి తాగు నీరు అందించే ప్రధాన జీవనాధారమైన వంశధార ప్రాజెక్ట్ ఒడిస్సా ప్రభుత్వంతో న్యాయపరమైన అడ్డంకులతో ముడిపడి ఉన్నందున ఈ జిల్లా రైతాంగం, ప్రజానీకం తీవ్ర అన్యాయానికి గురవుతుందని వ్యాఖ్యానించారు. ఒడిస్సా ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమ స్యకు పరిష్కారం చూపించాలని రామ్మోహన్ నాయుడు ను కోరారు. ఇద్దరి వ్యక్తులను కేంద్ర మంత్రిగా , రాష్ట్ర మంత్రిగా జిల్లా వాసులు పట్టం కట్టి అసెంబ్లీలో కూర్చోబెడితే ఈ జిల్లాకి మీరు చేసినది ఏమీ లేదని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అభివృద్ధి కి ప్రాధాన్యత ఇచ్చి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను జిల్లాకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ ,వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో మన్నె సుబ్బారెడ్డి





**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణంలో న్యూ మధు ఫంక్షన్ హాల్ నందు సోమనాథేశ్వర రెడ్డి, పల్లవి గార్ల వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, మరియు మురళి కృష్ణ గౌడ్, మురళి గౌడ్, లాయర్లు మహేశ్వర్ రెడ్డి,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.డోన్ మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన ఆటో మల్లు కి శనివారం రోజు యాక్సిడెంట్ కావడంతో డోన్ పట్టణంలో కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్నటువంటి మల్టీస్పెషలిటీ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న వారి ఆరోగ్య పరిస్థితిని పరామర్శించిన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి.

## మాజీ స్పీకర్ తమ్మినేని ఇంట పండుగ వాతావరణం

– తమ్మినేనికి వెల్లువెత్తిన జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

– శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :**మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ఇంట పండుగ వాతావరణం నెలకొంది. తమ్మినేని జన్మదిన వేడుకలను నాయకులు , కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. దీంతో తమ్మినేనికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.తన సతీమణి వాణీ సీతారాం ,తనయుడు యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ లతో కలిసి నాయకులు , కార్యకర్తలు, సమక్షంలో తమ్మినేని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు నాలుగు మండలాలకు చెందిన వివిధ హోదాల్లో గల నాయకులు ,సర్పంచులు , ఎంపిటిసిలు ,కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చారు. విశేష్ తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించిన తమ్మినేని సీతారాం ప్రజాసేవకు ఎప్పుడూ ముందుండే నేతగా గుర్తింపు పొందారని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించి , భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబులెన్సులోనే మహిళకు కవలల ప్రసవం



**పీలేరు ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా పీలేరు మండలంలో ఓ మహిళ అంబులెన్సులోనే కవలలకు జన్మనిచ్చిన ఘటనచోటుచేసుకుంది.కావలిపల్లెకు చెందిన రాములమ్మకు పురిటి నొప్పులు రావడంతో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పరిస్థితిని గమనించిన వైద్యులు ఆమెను తిరుపతికి రెఫర్ చేశారు.ఈ క్రమంలో 108 అంబులెన్సులో తరలిస్తుండగా దారి మధ్యలోనే ఆమెకు ప్రసవ నొప్పులు ఎక్కువయ్యాయి. వెంటనే అప్రమత్తమైన 108 సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి అంబులెన్సులోనే నార్మల్ డెలివరీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కవల శిశువులకు జన్మనిచ్చింది. తల్లి, ఇద్దరు చిన్నారులు ఆరోగ్యంగా ఉన్నట్లు సమాచారం.

## ఘనంగా శ్రీ వీర పోగు సింహరాయులు గారి పదవి విరమణ మహోత్సవం




**పోరుమామిళ్ళ అర్బన్ ఫిబవరి 08 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల మండలంలోని గిరి నగర్‌లో నివాసముంటున్న శ్రీ వీర పోగు సింహరాయులు గారి పదవి విరమణ కార్యక్రమం ఆదివారం అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు చెరుకూరి రవికుమార్ మరియు పోరుమామిళ్ళ మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సింహరాయులు గారిని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపమాన సేవలు సింహరాయులు గారు తన సుదీర్ఘ సేవా కాలంలో నిర్వర్తించిన బాధ్యతలు, ప్రజలకు అందించిన సేవలు ఎంతో చిరస్మరణీయమని కొనియాడారు.భావి జీవితం పదవి విరమణ అనేది ఒక బాధ్యత నుండి మరొక కొత్త జీవితంలోకి అడుగు పెట్టడమేనని, శేష జీవితాన్ని వారు కుటుంబ సభ్యులతో కలిసి సుఖశాంతులతో, నిండు ఆరోగ్యంతో గడపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సింహరాయులు గారి కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు గిరి నగర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఈనెల 22 నిర్వహించే "బీసీ సింహ గర్జన" మహాసభ విజయవంతం చేయాలి..

--పోస్టర్ ఆవిష్కరణ చేసిన.. పిఠాపురం నియోజవర్గం బిసివై పార్టీ కన్వీనర్ శీరం శ్రీను




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం కొడవలి నంది బొమ్మ సెంటర్లో ఆదివారం భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీవై పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22న నిర్వహించే " బీసీ సింహ గర్జన " మహాసభను విజయవంతం చేయాలని పిఠాపురం నియోజకవర్గం బీసీవై పార్టీ కన్వీనర్ శీరం శ్రీను కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీవై పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఎసి) సభ్యులుఅత్తిలి రాజు పాల్గొన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా బీసీ సింహ గర్జనఫోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా బిసివై పార్టీ పిఏసి సభ్యులు అత్తిలి రాజు వాట్లాడుతూగ్రామాల్లోని బీసీ రైతులు, బీసీ యువకులను పెద్ద ఎత్తున కలుసుకుని,బీసీలపై జరుగుతున్న అన్యాయాలు, మోసపూరిత రాజకీయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ నాయకత్వంలో విజయవాడ గుంటూరు మధ్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగున్న మైదానంలో బీసీ సింహ గర్జన మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మహాసభకు పిఠాపురం నియోజవర్గం నుంచి ప్రజలు వేలాది గా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర అంతటాబీసీ సింహ గర్జన ప్రతిధ్వని వినిపించాల్సిందే అని బీసీవై పార్టీ శ్రేణులుకు, బీసీ నాయకులకు, గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు మురుకుర్తి శివ, పీతల రాజా, కుక్క పండు , మచ్చర్ల శ్రీను, కుక్క చిన్న, బందారు చి, మురుకుర్తి సింహాద్రి అప్పన్న , బత్తుల రాజు , ఆవిడ నూకరాజు, తదితర బిసి నాయకులు పాల్గొన్నారు

# ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల1983-86 బీకాం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







**గుంతకల్లు ఫిబ్రవరి 7 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1983 – 86 లో చదివిన బీకాం విద్యార్థిని విద్యార్థులు రి యూనియన్ సదస్సును ఏర్పాటు చేసుకొని ఆత్మీయ సమ్మేళనంతో అందరూ స్నేహితులు కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రిన్సిపల్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని జరిపించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఏ లక్ష్మయ్య అనర్గళంగా కాలేజీ అభివృద్ధి గురించి పూర్వ విద్యార్థులకు తెలియజేశారు. పూర్వ విద్యార్థులు కాలేజీ అభివృద్ధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు.అదేవిధంగా పూర్వ విద్యార్థుల యొక్క పూర్వ అధ్యాపకులను గౌరవ ప్రదంగా సన్మానం చేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు ఆర్ఆర్ స్వామి మరియు కేకే ప్రసాద్, రంగయ్య చౌదరి, కళ్యాణి, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవం తంగా సంతోషంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వారి స్నేహ బృందం తో పాటు క్రింది వారు పాల్గొన్నారు. ప్రకాష్ రెడ్డి, సూర్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి మరియు శ్రీనివాసులు, నారాయణరెడ్డి, రాజేంద్ర, తిరుపతి విరుపాక్షి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళ నం లో సుమారు 100 మందికి పైగా వారి కుటుంబ సభ్యుల తో పాల్గొని అనురాగాలను పంచుకుంటూ కుటుంబ క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ కేరింతలతో ఆనందంగా గడిపా రు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి కి లక్ష రూపాయల డొనేషన్ ప్రకటించారు. కళాశా ల ప్రిన్సిపాల్ వారికి కృతజ్ఞ తలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో విద్యార్థుల అభివృద్ధి కి సహాయపడాలని కోరినారు.

# పోయిన ఫోన్లు దొరికాయి

-- 237 మొబైళ్లు బాధితుల చేతికి

-- జనవరిలో రూ.50 లక్షల విలువైన మొబైళ్ల స్వాధీనం

-- ఇప్పటివరకు 3,866 ఫోన్లు బాధితుల చేతికి

-- సెకండ్ హ్యాండ్ కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలి: బాపట్ల ఎస్పీ



**బాపట్ల ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లావ్యాప్తంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీలో బాపట్ల జిల్లా పోలీసులు మరోసారి విశేష ప్రతిభ చూపారు. 2026 జనవరి నెలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సుమారు రూ.50 లక్షల విలువైన 237 మొబైల్ ఫోన్లను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. వీటిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదివారం జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో బాధితులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, ఆధునిక కాలంలో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ అత్యవసర వస్తువుగా మారిందన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ లావాదేవీలు, కీలక డేటా ఫోన్లలోనే భద్రపరచుకోవడం వల్ల ఫోన్ పోగొట్టుకుంటే బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ప్రత్యేక ఐటీ కోర్ బృందం ఏర్పాటు చేసి మొబైల్ రికవరీ కార్యక్రమాన్ని వేగవంతం చేశామన్నారు. జనవరి 1 నుంచి 31 వరకు నెలరోజుల వ్యవధిలో ఐటీ కోర్ బృందం, స్థానిక పోలీస్ స్టేషన్ల సమన్వయంతో పనిచేసి 237 ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత డిసెంబర్ నెలలోనూ 373 ఫోన్లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు మొత్తం రూ.7.73 కోట్ల విలువైన 3,866 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించామని వెల్లడించారు .మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే బాధితులు దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లో లేదా కేంద్ర ప్రభుత్వ CEIR పోర్టల్ www.ceir. gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు చేసిన వెంటనే ఫోన్ బ్లాక్ అవడంతో పాటు ట్రేసింగ్ సులభమవుతుందన్నారు. IMEI నంబర్, కొనుగోలు బిల్లు వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు .సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనుగోలులో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. తక్కువ ధరకే వస్తున్నాయని బిల్లులు లేని ఫోన్లు కొనుగోలు చేసి అనవసర సమస్యల్లో పడవద్దని సూచించారు. ఎక్కడైనా పోయిన ఫోన్ లభించినట్లయితే తప్పనిసరిగా సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని కోరారు.తమ పోయిన ఫోన్లు తిరిగి పొందిన బాధితులు జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. రికవరీ ప్రక్రియలో ప్రతిభ చూపిన ఐటీ కోర్ బృందం, సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎమ్.డి.మోయిన్, రేపల్లె డీఎస్పీ ఏ.శ్రీనివాసరావు, సోషల్ మీడియా ఇన్‌స్పెక్టర్ వి.సూర్యనారాయణతో పాటు ఇతర అధికారు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ




**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి) :** పోరుమామిళ్ల లో శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా,, శివరామకృష్ణ రావు గారు (మాజీ మీసా )మరియు డా,, మార్క రెడ్డి గారు పాల్గొన్నారు. అలాగే శ్రీ వైష్ణవి పాఠశాల ఫౌండర్ ఆర్, రామునుజులు గారు మరియు పాఠశాల కరెస్పాండంట్ డా,, ఆర్, వి రామకృష్ణ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి శివరామకృష్ణ రావు గారు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మీరు ఏమి సాధించాలన్నా సానుకుల ఆలోచనులతో ఉండాలి అప్పుడే మనం అనుకున్నది సాధిస్తాం. దానికిగాను మన మనసును మన ఆదినం లో ఉంచుకోవాలి అని తెలిపారు. అలాగే మరొక ముఖ్య అతిథి డా,,మార్క రెడ్డి గారు మాట్లాడుతూ మనం ఏది సాధించాలన్న ఆరోగ్యం ముఖ్యం అని దానిని కాపాడుకొన్నప్పుడే బాగా చదవగలరు అని తెలిపారు దాని కోసం ధ్యానం చేయాలి. రాబోయే పరీక్షలు బాగా రాయాలి అని విదర్థులకు శుభాశీస్సులు తెలిపారు. అలాగే పాఠశాల ఫౌండర్ రామునుజులు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పు పాఠాలు బాగా అవగాహన చేసుకొంటే పరీక్షలు చాలా సులభంగా భయం లేకుండా రాయొచ్చు అని విద్యార్థులకు తెలిపారు. అలాగే పాఠశాల కరెస్పాండంట్ డా,, ఆర్ వి రామకృష్ణా గారు మాట్లాడుతూ "కష్టే ఫలి "కష్టపడితే సాధించలేనిదంటూ ఏమి లేదు అని పదవ తరగతి తరవాత భవిష్యత్తు లో మంచి స్థాయిలో ఉండాలి విద్యార్థులకు శుభాశీస్సులు తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కళ్యాణి గారు మాట్లాడుతూ జీవితం లో పదవ తరగతే మొదటి సర్టిఫికెట్ అని ఇష్టం తో కష్ట పడాలి అని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు వారి జ్ఞాపకాలతో భావద్వేగానికి గురి అయ్యి. ఇంతటి శ్రద్ధ తీసుకుంటున్న పాఠశాల యాజమాన్యం, మరియు ఉపాధ్యాయులు దొరకడం మా అదృష్టం అని, అనేక సాంస్కృతిక కృత్యాలు నిర్వహించారు. దీనిలో భాగంగానే పాఠశాల ఇంచార్జ్ శ్రీ కేశవరాయుడు గారు మరియు జ. దీ. ా. జు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ మతి నమిత గారు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## బాపట్లలో వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో కోన రఘుపతి ప్రెస్‌మీట్

లడ్డూ వ్యవహారంపై తీవ్ర విమర్శలు



**బాపట్ల ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ ఉపసభాపతి కోన రఘుపతి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ – – తిరుమల లడ్డూ వ్యవహారాన్ని రాజకీయం చేసి రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు ఉందని అసత్య ఆరోపణలు చేసి కోట్లాది భక్తుల విశ్వాసాన్ని చంద్రబాబు అవమానించారని ఆయన ఆరోపించారు. శాస్త్రీయంగా పరీక్షలు నిర్వహించిన ఎన్డీఆర్‌ఐ, ఎన్‌డీడీబీ వంటి జాతీయ సంస్థలు లడ్డూ నాణ్యతపై ఎలాంటి లోపం లేదని స్పష్టం చేశాయని గుర్తుచేశారు.తన రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్రమైన తిరుమల ప్రసాదాన్ని చంద్రబాబు వివాదాస్పదం చేశారు. ప్రజల దృష్టి మరల్చేందుకు అబద్ధాలను పదేపదే ప్రచారం చేశారు. వాస్తవాలు బయటపడిన తర్వాత కూడా ఇప్పటివరకు క్షమాపణ చెప్పకపోవడం దారుణం అని కోన రఘుపతి మండిపడ్డారు.టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసేలా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలను గాయపరిచాయని అన్నారు. రాజకీయ లాభాల కోసం ధార్మిక అంశాలను వాడుకోవడం సరికాదని హితవు పలికారు.ఈ వ్యవహారంపై వివిధ సంస్థల దర్యాప్తుల్లో చంద్రబాబు ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని తేలిందని, అయినా తప్పుడు ప్రచారాలు కొనసాగించడం బాధ్యతారాహిత్యమని వ్యాఖ్యానించారు.తిరుమల లడ్డూ కేవలం ప్రసాదం మాత్రమే కాదని, కోట్లాది హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు. ఇలాంటి పవిత్ర అంశాలను రాజకీయాలకు వాడుకుంటే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.చంద్రబాబు చేసిన తప్పిదాలకు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని, భక్తుల మనోభావాలను గౌరవించాలని కోన రఘుపతి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

# నేర నియంత్రణకు స్మార్ట్ పోలీసింగ్ కీలకం

## జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్






**బాపట్ల ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి(:** సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలులో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఆయన ఈ సూచనలు చేశారు.జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే పీడీ చట్టం ప్రయోగించాలని స్పష్టం చేశారు. మహిళా సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.విచారణ దశలో ఉన్న కేసులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసి, సాంకేతిక ఆధారాలతో న్యాయస్థానాలలో చార్జ్‌షీట్లు దాఖలు చేయాలన్నారు. కోర్టుల్లో కేసుల ట్రయల్‌ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాక్షులను సరైన విధంగా సిద్ధం చేయాలని సూచించారు. పోలీస్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కేసులు వీగిపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, దర్యాప్తులో అలసత్వం వహిస్తే సాక్ష్యాధారాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచి, అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. తరచూ నేరాలకు పాల్పడేవారిని బైండోవర్ చేయాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు. పట్టుబడిన వారిపై జైలు శిక్ష లేదా భారీ జరిమానా విధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను డీఎస్పీ స్థాయి అధికారులు తప్పనిసరిగా సందర్శించి, భద్రతా చర్యలపై నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ అవసరాన్ని వివరి ంచాలన్నారు.డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా నిషేధిత కార్యకలాపాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, పేకాట, కోడిపందాలు, బహిర ంగ మద్యపానం వంటి చట్టవ్యతిరేక చర్యలను అరికట్టాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు.శక్తి బృందాలు మహిళలు, విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, శక్తి యాప్, 112 నంబర్ల ద్వారా వచ్చే అత్యవసర కాల్స్‌కు తక్షణ స్పందన ఉండాలని స్పష్టం చేశారు.ప్రతి పోలీస్ అధికారి స్మార్ట్ పోలీసింగ్ అప్లికేషన్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నేరాల నియంత్రణలో వాటిని సమర్థంగా వినియో గించాలన్నారు.ఈ సమావేశంలో రేపల్లె, చీరాల, బాపట్ల డీఎస్పీలు ఏ.శ్రీనివాసరావు, ఎం.డి.మోయిన్, పి.జగదీష్ నాయక్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# భైంసా బల్దియా అస్తవ్యస్తం..

## రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో కుంటుపడిన అభివృద్ధి

**బీఆర్ఎస్ హయాంలోనే ప్రగతి**

**మౌలిక వసతులు కల్పించడంలో విఫలం**



**భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా మున్సిపాలిటీకి నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. కేసీఆర్ పాలనలో దూసుకెళ్లిన బల్దియా.. రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో చతికిలా పడింది. కేసీఆర్ హయాంలో మున్సిపాలిటీలో సుమారు రూ.20 కోట్లతో రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, డివైడర్లు ఏర్పాటు చేస్తే.. కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత రోడ్లు, డ్రైనేజీ మరమ్మతులు చేయించకపోవడం విమర్శలకు తావిస్తున్నది. భైంసా మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి మినహా కాంగ్రెస్ పాలనలో ఏమి కాలేదు. బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రకృతి వనాలు, ఓపెన్ జిమ్‌లు మెయింటనెన్స్ లేక పనికి రాకుండా పోతున్నాయి. దీనికితోడు పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది.

**రూ 20 కోట్లతో ప్రగతి పనులు**

కేసీఆర్ హయాంలో భైంసా మున్సిపాలిటీలో సుమారు రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, అందులో బీటీ, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టారు. అంతేగాకుండా సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీల నిర్మాణాలు, వైకుంఠధామం నిర్మించారు. క్రీడా ప్రాంగణాలు, పార్కులు, నర్సరీలు, ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇందులో కొన్ని నిర్వహణ లేక కొట్టుమిట్టాడుతున్నాయి.

**నిరూపయోగంగా మినీ స్టేడియం**

క్రీడాకారుల కోసం భైంసా పట్టణంలో రూ.5.20 కోట్లతో నిర్మించిన మినీ స్టేడియం నిరుపయోగంగా మారింది. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు తీరుతో క్రీడా మైదానం ధాన్యం ఆరబోసేందుకు ఉపయోపడుతున్నది. బీఆర్ఎస్ పాలనలో పండుగ వాతావరణం ఉండేది.

**నిలిచిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు**


కేసీఆర్ సర్కారు రైతులు, కూరగాయాల వ్యాపారుల సౌకర్యార్థం నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో రూ.7.20 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వేజ్ మార్కెట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. దాదాపు 50 శాతం పనులు పూర్తయ్యాయి. ఇంతలోనే కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం మౌలిక వసతులు కల్పించకపోవడంతో రోడ్డుపైనే కూరగాయలు విక్రయిస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**పంపిణీకి నోచుకోని 640 డబుల్ బెడ్రూంలు..**

కేసీఆర్ హయాంలో భైంసా పట్టణంలో 640 డబుల్ బెడ్రూంల ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయి. సొంతిల్లు కట్టుకునే స్థోమత లేని వారికి 440 ఇండ్లకు లక్కీ డ్రా తీశారు. కానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని ఇప్పటివరకు అందించలేదు.

# రామగుండంలో గ'మ్మత్తు' ప్రచారం..


## ఉదయం ఓ అభ్యర్థికి.. సాయంత్రం మరో అభ్యర్థికి..



**కోల్ :** రామగుండంలోని 60 డివిజన్లలో గమ్మత్తు ప్రచారం జరుగుతోంది. ఇంటింటికి ప్రచారంలో అభ్యర్థులు మారుతున్నా.. వెనుకాల జెండాలు పట్టుకొని ఓట్లు అడిగే ప్రచార మహిళలు మాత్రం మారడం లేదు. వచ్చిన వారే మళ్లీ మళ్లీ రావడం, గంటల వ్యవధిలోనే ప్రచారంలో గుర్తులు మారడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈసారి రామగుండంలో ప్రధాన పార్టీల నుంచి కొత్త వ్యక్తులకు టికెట్లు రావడం, మాజీ కార్పొరేటర్లు ఎక్కువ చోట్ల పోటీ చేయకపోవడంతో ఓటర్లు గందరగోళంకు గురవతున్నారు. అభ్యర్థుల తరపున ప్రచారంకు సీనియర్ నాయకులు వస్తేనే గుర్తు పట్టే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని డివిజన్లలో అభ్యర్థులకు ప్రచార కార్యకర్తల కొరత ఉంటోంది. దీంతో ఉదయం పూట ఓ అభ్యర్థికి, పగలు మరో అభ్యర్థి తరపున, ఇక మాపటీలి ఇంకో అభ్యర్థి తరపున యువకులు, మహిళలు ప్రచారానికి వెళ్తున్నారు. ప్రచారానికి రోజుకు రూ.200 చొప్పున ఇస్తుండటంతో కొంతమంది ఏ అభ్యర్థి పిలిస్తే ఆ అభ్యర్థి వెంట ప్రచారానికి వెళ్తున్నారు. ఇక్కడే ఓటర్లను తికమక పెడుతుంది. ఉదయం బీఆర్ఎస్ అభ్యర్థి తరపున ప్రచారం కోసం వస్తే కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి అభ్యర్థిస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది.

ఐతే ఈ ప్రచారం ముగియగానే మళ్లీ అదే మహిళలు మధ్యాహ్నం మరో పార్టీ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తున్నారు. ఉదయం కారు గుర్తుకు ఓటేయాలని ఓ ఇంటికి వెళ్లి అడిగిన ప్రచార మహిళలే మధ్యాహ్నం అదే ఇంటికి ఇంకో అభ్యర్థి తరపున వెళ్లి మహిళలు గంట వ్యవధిలో మరో పార్టీ గుర్తుకు ఓటు వేయాలని అడగడంతో అవాక్కవుతున్నారు. ఒకే రోజు మూడు సార్లు ముగ్గురు అభ్యర్థుల తరపున వచ్చిన మహిళలే మళ్లీ మళ్లీ వచ్చి ఓట్లు అడగడంతో గందరగోళానికి గురవుతున్నారు. దాదాపు అన్ని డివిజన్లలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ప్రచారంకు వెళ్తే నాలుగు డబ్బులు వస్తాయని ఆశతో వెళ్తున్న మహిళలు, యువతులు ఒకే ఇంటికి మూడుసార్లు వచ్చి ముగ్గురు అభ్యర్థులకు ఓటు వేయాలని కోరడం ఓటర్లకు ఆశ్చర్యమనిపిస్తోంది

# ఘనంగా శ్రీ వీర పోగు సింహరాయులు గారి పదవి విరమణ మహోత్సవం




**పోరుమామిళ్ళ అర్బన్ ఫ్రిబవరి 08 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పోరుమామిళ్ల మండలంలోని గిరి నగర్‌లో నివాసముంటున్న శ్రీ వీర పోగు సింహరాయులు గారి పదవి విరమణ కార్యక్రమం ఆదివారం అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు చెరుకూరి రవికుమార్ మరియు పోరుమామిళ్ళ మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సింహరాయులు గారిని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపమాన సేవలు సింహరాయులు గారు తన సుదీర్ఘ సేవా కాలంలో నిర్వర్తించిన బాధ్యతలు, ప్రజలకు అందించిన సేవలు ఎంతో చిరస్మరణీయమని కొనియాడారు.భావి జీవితం పదవి విరమణ అనేది ఒక బాధ్యత నుండి మరొక కొత్త జీవితంలోకి అడుగు పెట్టడమేనని, శేష జీవితాన్ని వారు కుటుంబ సభ్యులతో కలిసి సుఖశాంతులతో, నిండు ఆరోగ్యంతో గడపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సింహరాయులు గారి కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు గిరి నగర్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

# 104 ఉద్యోగుల పోలవరం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**రంపచోడవరం:-** పోలవరం జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో ఉమ్మడి అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి విడిపోయి 104 ఉద్యోగుల నూతన జిల్లా సమావేశం పోలవరం జిల్లా సిఐటియు కార్యాలయంలో జరిగింది.ఈరోజు నూతనంగా ఏర్పడినటువంటి పోలవరం జిల్లా లో 104 నూతన కార్యవర్గ సమావేశం జరిగింది, ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్రావు గారు మరియు జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్,జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు కంభం,శాంతిరాజు, ూూ= జిల్లా 104 అధ్యక్షులు సూర్యనారాయణ పడల్ గారు, ూూ= జిల్లా జెనరల్ సెకరేటరీ రామూర్తినాయుడు పాల్గొని104 పోలవరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సమావేశమునకు హాజరైనటువంటి 104 యూనియన్ సభ్యులు అందరూ కలిసి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కామ్రేడ్స్, ఈరోజు నూతనంగా ఏర్పడినటువంటి పోలవరం జిల్లా లో 104 నూతన కార్యవర్గ సమావేశం జరిగింది, ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్రావు గారు మరియు జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ గారు, జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు శాంతి రాజు గారు, ూూ= జిల్లా 104 అధ్యక్షులు సూర్యనారాయణ పడల్ గారు, ూూ= జిల్లా జెనరల్ సెక్రటరీ రామూర్తినాయుడు పాల్గున్ని పోలవరం జిల్ నూతన్ కార్యవర్గాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సమావేశమునకు హాజరైనటువంటి 104 యూనియన్ సభ్యులు అందరూ కలిసి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో ఎన్నుకోబడిన వారు అధ్యక్షులుగా కోట్ల పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాం నవీన్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లి మానేహార్ కోశాధికారి బొర్రా వరప్రసాద్, ఉపాధ్యక్షులు వీ. శ్రీను,కార్యదర్శి గా కర్రీ రమేష్సహాయ కార్యదర్శులుగా ఇళ్ల మహేష్ మరియు కమిటీ సభ్యులు బి. రమణ, ఎస్. సుదీర్ కుమార్, యోగ వెల్లి, కె మోహన ప్రియా, తదితరులు ను ఎన్నుకోవడం జరిగింది.. ఈ కమిటీలో ఎన్నుకోబడిన వారు అధ్యక్షులుగా కోట్ల పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాం నవీన్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లి మానేహార్ కోశాధికారి బొర్రా వరప్రసాద్, ఉపాధ్యక్షులు వీ. శ్రీను,కార్యదర్శి గా కర్రీ రమేష్సహాయ కార్యదర్శులుగా ఇళ్ల మహేష్ మరియు కమిటీ సభ్యులు బి. రమణ, ఎస్. సుదీర్ కుమార్, యోగ వెల్లి, కె మోహన ప్రియా, తదితరులు ను ఎన్నుకోవడం జరిగింది..

# హుజురాబాద్ మున్సిపల్‌పై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం..

**బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మంద రమేష్**

**21 వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గోవర్ధన్ ను గెలిపించాలని ప్రచారం**

హుజురాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, హుజురాబాద్ మున్సిపల్‌పై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మున్సిపల్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు మంద ఉమాదేవి-రమేష్ (ఆర్కే) అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని 21 వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి గోవర్ధన్ ను గెలిపించాలని కోరుతూ ఆయన ఆదివారం విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే హుజురాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా హుజురాబాద్ కు చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని, హుజురాబాద్ మున్సిపల్ పై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుజురాబాద్ పట్టణ ప్రజలు ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# వీణవంక శివాలయంలో లడ్డులతో మహాభిషేకం

**వీణవంక :** వీణవంక మండల కేంద్రంలోని అతిపురాతన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామి వారికి లడ్డులతో మహాభిషేక కార్యక్రమాన్ని ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకులు సుబ్రమణ్యంశర్మ మంత్రాల మధ్య స్వామి వారికి అభిషేకాన్ని చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్, ఉపసర్పంచ్ తాళ్లపెల్లి మహేశ్ గౌడ్, సభ్యులు మహాశివరాత్రి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీలలో వెయ్యేళ్ల చరిత్ర కలిగిన వీణవంక శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దీవెనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి, వనిత క్లబ్ సభ్యులు అల్లెంకి సాంబమూర్తి, రమేష్, నాగన్న, విశ్వంభర్, లక్ష్మయ్య, స్థానికులు పాల్గొన్నారు.

## బిజినెస్

### యూపీఐ కొత్త రూల్స్.. ఈ నెల నుంచే అమలు.. 10 సెకండ్లలోనే పేమెంట్




యూపీఐ సేవల్ని మరింత ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ వస్తోంది. ఈ నెలలో కూడా కొన్ని మార్పులు తీసుకొచ్చింది. ఇప్పటికే కొన్ని సేవలు అందుబాటులోకి రాగా.. మరికొన్ని సేవలు ప్రారంభమవుతాయి. వెరిఫికేషన్ ప్రమాణాలు పెంచుతూ, వినియోగదారులకు మరింత ఉపయోగపడేలా, మరింత పారదర్శకంగా ఈ మార్పులు ఉంటాయి. ఇకపై లావాదేవీలు త్వరగా, సురక్షితంగా పూర్తవుతాయి. కొత్త రూల్ ప్రకారం యూపీఐ లావాదేవీ జరిపినప్పుడు ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్) వేగంగా స్పందించాలి. అంటే ఒక ట్రాన్సాక్షన్ 10 సెకండ్లలో పూర్తవ్వాలి. ఇంతకుముందు ఈ సమయం 30 సెకండ్లు ఉండేది. త్వరగా ట్రాన్సాక్షన్ పూర్తైతే వినియోగదారులకు చాలా మేలు జరుగుతుంది. పీక్ టైంలో కూడా వెయిట్ చేయాల్సిన అవసరం ఉండదు. యూజర్ల వెరిఫికేషన్ ప్రక్రియ ద్వారా భారీ ట్రాన్సాక్షన్స్ త్వరగా, సురక్షితంగా చేసుకోవచ్చు. పేమెంట్ చేసేముందు స్పష్టమైన అంగీకారం తెలపాలి. అలాగే ఆటో డెడక్షన్స్‌ను కంట్రోల్ చేసుకోవచ్చు. ఇంకా చాలాకాలం నుంచి వాడకుండా ఉన్న యూపీఐ ఐడీలను తాత్కాలికంగా నిలిపివేస్తారు. వీటిని మళ్లీ వాడుకోవాలంటే రీ వెరిఫికేషన్ చేయించుకోవాలి. దీనివల్ల అలాంటి అకౌంట్లు దుర్వినియోగం కాకుండా ఉంటాయి. ఇక చాలా మంది ఎదుర్కొనే సమస్య.. పేమెంట్ ఫెయిల్ అవ్వడం. అంటే యూజర్ల అకౌంట్ నుంచి డబ్బులు కట్ అవుతాయి. కానీ, పేమెంట్ అవ్వదు. ఇలాంటి విషయంలో డబ్బు రీఫండ్ అవ్వాలన్నా.. సమస్య పరిష్కారం కావాలన్నా కొన్నిసార్లు మూడు రోజులు, ఆపై వారం రోజులు కూడా పట్టేది. ఇకపై గంటల్లోనే ఈ సమస్య పరిష్కారం కావాలి. యూపీఐ యాప్స్ లేదా బ్యాంకులు దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. వేరే యూజర్ల నుంచి డబ్బు సెండ్ చేయమని అడిగే ప్రక్రియ ఇకపై కఠినతరం కానుంది. యూపీఐ యూజర్లు రిక్వెస్ట్ పంపించే సంఖ్య తగ్గుతుంది.

### పిఎఫ్‌సి చేతికి ఆర్ఇసి..

దేశీయ విద్యుత్ రంగ ఫైనాన్సింగ్ రంగంలో భారీ విలీనం చోటు చేసుకుంది. ప్రభుత్వ రంగ దిగ్గజం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఇసి)లో ప్రభుత్వానికి ఉన్న 52.63 శాతం వాటాను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఆర్ఎఫ్‌సి) కొనుగోలు చేసింది. దీనితో ఆర్ఇసి ఇప్పుడు పిఎఫ్‌సికి అనుబంధ సంస్థగా మారింది. శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ కొనుగోలుకు ఆమోదం తెలపడమే కాకుండా, భవిష్యత్తులో ఈ రెండు సంస్థల పూర్తిస్థాయి విలీనానికి కూడా సూత్రప్రాయంగా అంగీకారం లభించింది. రెండు సంస్థల విలీనం ద్వారా రుణ పంపిణీ సామర్థ్యం పెరిగి, గ్రీన్ హైడ్రోజన్, ఇవి బ్యాటరీ స్టోరేజ్, మెట్రో రైలు వంటి భారీ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం మరింత సులభతరం కానుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నిర్ణయంతో కేంద్రానికి భారీ ఆదాయం సమకూరనుంది. ఇది ఒక రకంగా పెట్టుబడుల ఉపసంహరణే కావడం గమనార్హం. మరోవైపు దీనిపై ఇరు సంస్థల ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విలీనం ద్వారా విద్యుత్ ఫైనాన్స్ రంగంలో పోటితత్వం లోపించే ప్రమాదం ఉందని భావిస్తున్నారు. ఉద్యోగాలు తగ్గుతాయని హెచ్చరిస్తున్నారు.

# ఏఐ రేసులో భారత్.. మూడేళ్లలో రూ.6 లక్షల కోట్లు!

కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో ప్రపంచ దేశాల మధ్య పోటీ వేగంగా పెరుగుతున్న వేళ.. పెట్టుబడుల పరంగా భారత్ కూడా ఈ రేసులో ముందంజలోనే ఉందని వరల్డ్ ఎకనమిక్ ఫోరం వెల్లడించింది. 2010 నుంచి 2024 వరకు ఏఐలో అత్యధిక పెట్టుబడులు (జీడీపీలో శాతంగా లెక్కించినప్పుడు) పెట్టిన 11 దేశాల జాబితాలో భారత్‌కు 8వ స్థానం దక్కింది. మరోపక్క.. ఏఐ మనదేశ ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా తెలిపింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి సుమారు రూ.50 లక్షల కోట్లు అదనంగా చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇటీవల దావోస్‌లో.. ప్రముఖ మేనేజ్‌మెంట్ కన్సల్టింగ్ సంస్థ బెయిన్ అండ్ కంపెనీతో కలిసి వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఓ శ్వేత పత్రం విడుదల చేసింది. దాని ప్రకారం.. 2010 నుంచి 2024 వరకు ఏఐలో పెట్టుబడుల పరంగా అమెరికా, సింగపూర్, దక్షిణ కొరియా, చైనా తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఇదే సమయంలో.. భారత్‌లో ఏఐ పెట్టుబడులు జీడీపీలో 1.2 నుంచి 1.8 శాతం వరకు ఉన్నాయి. అమెరికాలో ఇది రికార్డు స్థాయిలో 3.4 నుంచి 5.1 శాతం, సింగపూర్‌లో 3.1 నుంచి 4.6 శాతం వరకు ఉంది.

**అమెరికా, చైనా దూకుడు**

20102024 మధ్య కాలంలో ఏఐ రంగంలో పెట్టుబడులు ఏడాదికి సగటున 33 శాతం చొప్పున పెరిగాయని శ్వేతపత్రం తెలిపింది. ఏఐ రంగం అత్యంత ఖరీదైనదనీ, భారీగా పెట్టుబడులు అవసరమైనప్పటికీ తక్షణ లాభాలపై స్పష్టత లేదని పేర్కొనడం విశేషం. కానీ, అమెరికా, చైనా ఈ రంగంలో భారీ పందాలు కాస్తున్నాయి. 2010 నుంచి ఇప్పటివరకు పెట్టిన మొత్తం ఏఐ పెట్టుబడుల్లో 65 శాతం ఈ రెండు దేశాలదే కావడమే అందుకు నిదర్శనం.




**మూడేళ్లలో రూ. 6 లక్షల కోట్లు**

భారత్‌లో వచ్చే మూడేళ్లలో రూ.6.14 లక్షల కోట్లకుపైగా ఏఐ పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చనున్నాయని వరల్డ్ ఎకనమిక్ ఫోరం అంచనా వేసింది. అలాగే ఏఐకి అవసరమైన అధునాతన చిప్‌లకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో, హార్డ్‌వేర్ రంగంలో పెట్టుబడులు ఏటా 15 నుంచి 25 శాతం వరకు పెరిగే అవకాశముందని తెలిపింది.

**ఆర్థిక వ్యవస్థకూ ఊతం**

భారత్ ఆర్థిక వ్యవస్థకు ఏఐ భారీ ఊతమివ్వనుందని పీడబ్ల్యూసీ ఇండియా అంచనా వేసింది. 2035 నాటికి ఏఐ వల్ల దేశ జీడీపీలోకి రూ.50 లక్షల కోట్లకుపైగా అదనంగా వచ్చి చేరే అవకాశం ఉందని వెల్లడించింది. వ్యవసాయం, విద్య, ఇంధనం, ఆరోగ్యం, తయారీ రంగాల్లో ఏఐ వినియోగం వేగంగా పెరిగితే ఈ వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొంది. 2050 నాటికి 160 కోట్ల జనాభాకు ఆహారం అందించాలంటే వ్యవసాయ ఉత్పత్తిని 70 శాతం వరకు పెంచాల్సి ఉంటుందని, దీనికి డిజిటల్ సాంకేతికతలు, ముఖ్యంగా ఏఐ అవసరమని పేర్కొంది. అలాగే విద్య, వైద్య రంగాల్లోనూ ఏఐ కీలకపాత్ర పోషించనుందని వివరించింది.

## జియో రూ.198 రీఛార్జ్ ప్లాన్: రోజుకు 2 జీబీ డేటా..


భారతదేశపు అతిపెద్ద టెలికాం ఆపరేటర్ అయిన రిలయన్స్ జియో.. తన కస్టమర్ల కోసం ఎప్పటికప్పుడు సరికొత్త 5జీ రీఛార్జ్ ప్లాన్‌లను పరిచయం చేస్తూనే ఉంది. ఇందులో సరసమైన రీఛార్జ్ ప్లాన్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

**రూ.198 రీఛార్జ్ ప్లాన్**

ఇది రిలయన్స్ జియో తన కస్టమర్ల కోసం అందిస్తున్న సరసమైన రీఛార్జ్ ప్లాన్. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే.. రోజుకు 2జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత వాయిస్ కాలింగ్ వంటివి పొందవచ్చు. అయితే దీని వ్యాలిడిటీ కేవలం 14 రోజులు మాత్రమే.

**రూ.349 రీఛార్జ్ ప్లాన్**

ఈ ప్లాన్ ద్వారా రోజుకు 2 జీబీ హైస్పీడ్ డేటా పొందవచ్చు. రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. దీని వ్యాలిడిటీ 28 రోజులు. జియో హాట్‌స్టార్, జియోసావన్ ప్రో సబ్‌స్క్రిప్షన్‌లతో పాటు.. మూడు నెలలు జొమాటో గోల్డ్ కూడా పొందవచ్చు. జియో టీవీ, జియో సినిమా, జియో క్లౌడ్ వంటి వాటికి యాక్సెస్ కూడా పొందవచ్చు.






# అండర్ -19 ప్రపంచకప్ జట్టులో ముగ్గురు భారత కుర్రాళ్లు.. ఓపెనర్‌గా వైభవ్..!

పురుషుల అండర్ -19 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో భారీ శతకంతో చెలరేగిన వైభవ్ సూర్యవంశీ (ఖుఅఎఫ్ఖుజ రాబతీఖుఖుఅంఫ్త్రఅ)కి మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోసి.. భారత జట్టు ఆరోసారి విజేతగా నిలవడంతో కీలకమైన వైభవ్ టోర్నమెంట్ జట్టుకు ఎంపికయ్యాడు. ఈ మెగా ఈవెంట్‌లో గొప్పగా రాణించిన టీమిండియా కుర్రాళ్లు కనిష్క్ చౌహాన్, పేసర్ హెనిల్ పటేల్ ప్రపంచకప్ జట్టులో చోటు సంపాదించారు. రన్నరప్ ఇంగ్లండ్ టీమ్ నుంచి ముగ్గురిని పదకొండు మంది బృందంలోకి తీసుకున్నారు. ఐసీసీ నిర్వహించే ప్రతి వరల్డ్‌కప్ ముగిశాక తుది జట్టును ప్రకటించడం ఆనవాయితీ. ఈసారి పురుషుల అండర్ -19 ప్రపంచకప్ ముగియడమే ఆలస్యం సంచలన ప్రతిభతో ఆకట్టుకున్న 11 మందితో జట్టును ప్రకటించారు. క్రికెట్ దిగ్గజాలు ఇయాన్ బిషప్, లిడియా గ్రీన్‌వే, ఆండీ ఫ్లవర్, టెల్‌ఫోర్డ్ వైసేలతో కూడిన సెలెక్టర్ల బృందం ఆదివారం టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను వెల్లడించింది. ఇందులో భారత్ నుంచి వైభవ్‌తో పాటు కనిష్క్ చౌహాన్, పేసర్ హెనిల్ పటేల్‌కు చోటు దక్కింది. ఇంగ్లండ్ కెప్టెన్ థామస్ రే వరల్డ్‌కప్ జట్టుకు సారథిగా ఎంపికయ్యాడు.



అఫ్గనిస్థాన్ నుంచి ఇద్దరు ఆస్ట్రేలియా, వెస్టిండీస్, పాకిస్థాన్ ఒక్కరు ఈ టీమ్‌లోకి ఎంపికయ్యారు. అండర్ -19 ప్రపంచకప్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ : వైభవ్ సూర్యవంశీ, కనిష్క్ చౌహాన్, హెనిల్ పటేల్(భారత్), థామస్ రే(కెప్టెన్, ఇంగ్లండ్), ఒలివర్ పీకే(ఆస్ట్రేలియా), బేన్ మయెస్(ఇంగ్లండ్), నూరిస్తాని ఒమర్‌జాయ్(అఫ్గనిస్థాన్), విరన్ చముదిత (శ్రీలంక), ఫైజల్ ఖాన్ శిన్వారీ (అఫ్గనిస్థాన్), విటెల్ లవెస్(వెస్టిండీస్), మన్నీ లుమ్స్‌డెన్(ఇంగ్లండ్), అలీ రజా(పాకిస్థాన్).

**సూర్యవంశీ పిడుగల్లే**

జింబాబ్వే వేదికగా జరిగిన పురుషుల అండర్ -19 ప్రపంచకప్‌లో భారత జట్టు విజేతగా నిలిచింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో వైభవ్ సూర్యవంశీ(175) పిడుగల్లే విరుచుకుపడగా.. కెప్టెన్ ఆయుశ్ మాత్రే(53), అభిగ్యాన్ కుందు(40)లు చెలరేగారు. ఆఖర్లో కనిష్క్ చౌహాన్(37 నాటౌట్) మెరుపులతో 411 రన్స్ కొట్టిన టీమిండియా.. అనంతరం ప్రత్యర్థిని 311కే కట్టడి చేసింది. అంబ్రిష్(3-56), కనిష్క్(2-63), దీపేశ్(2-64) అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లండ్ ఆశలపై నీళ్లు చల్లారు. వంద పరుగుల తేడాతో నెగ్గిన భారత్.. రికార్డు స్థాయిలో ఆరోసారి ట్రోఫీని అందుకుంది.

### ఇంగ్లండ్‌ను భయపెట్టిన నేపాల్.. ఉత్కంఠ పోరులో గట్టెక్కిన మాజీ చాంపియన్..!

టీ20 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌లో కొద్దిలో ఓటమి నుంచి తప్పించుకుంది ఇంగ్లండ్. ఉత్కంఠ పోరులో నేపాల్ బ్యాటర్ల విజృంభణతో ఓటమి అంచున నిలిచిన మాజీ ఛాంపియన్ ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో గట్టెక్కింది. దీపేంద్ర సింగ్ ఐరీ(44) కెప్టెన రోహిత్ పౌడెల్(39) ల మెరుపులతో విజయానికి చేరువైన ప్రత్యర్థికి చివరి ఓవర్లో 10 రన్స్ అవసరమవ్వగా.. సామ్ కరన్(1-27) 5 రన్స్ మాత్రమే ఇచ్చి ఇంగ్లండ్‌ను గెలిపించాడు. సిక్సర్లతో చెలరేగి నేపాల్‌ను విజయతీరాలకు చేర్చిన లోకేష్ బామ్(39 నాటౌట్) కరన్ సంధించిన యార్కర్లను బౌండరీలుగా మలచలేకపోయాడు. దాంతో.. 4 పరుగుల తేడాతో బతికిపోయిన ఇంగ్లండ్ పాయింట్ల ఖాతా తెరిచింది. పొట్టి ప్రపంచకప్‌లో నేపాల్ సంచలనం సృష్టించే అవకాశాన్ని చేజార్చుకుంది. వాంఖడేలో స్వదేశీ అభిమానుల మద్దతుతో చెలరేగిన ఆసియా జట్టు.. బలమైన ఇంగ్లండ్‌ను 184కే కట్టడి చేసింది. ఓపెనర్లు తేలిపోవడంతో కుర్రాడు జాకబ్ బెథెల్(55), హ్యారీ బ్రూక్(53), విల్ జాక్స్ (39నాటౌట్) రాణించారు.



అనంతరం భారీ ఛేదనలో నేపాల్‌కు ఓపెనర్ కుశాల్ భ్రుటెల్(29) శుభారంభమివ్వగా.. మిడిల్ ఓవర్లలో ఇంగ్లండ్ స్పిన్నర్లను దీపేంద్ర సింగ్ ఐరీ(44), సారథి రోహిత్ పౌడెల్(39) ధీటుగా ఎదుర్కొన్నారు. వీరిద్దరి జోరుతో గెలుపు దిశగా సాగిన నేపాల్‌ను సామ్ కరన్ దెబ్బకొట్టాడు. కేవలం రెండే పరుగులిచ్చి డేంజరస్ దీపేంద్రను ఔట్ చేశాడు. ఆ తర్వాత పౌడెల్ సైతం వెనుదిరిగాడు. మ్యాచ్ ఇంగ్లండ్ వైపు తిరిగిన వేళ లోకేష్ బామ్(39 నాటౌట్) బ్రూక్ సేనకు ముచ్చెమటలు పట్టించాడు.

**రెండు సిక్సర్లతో ఉత్కంఠ..**

ఆర్చర్ వేసిన 19వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన లోకేశ్ నేపాల్ శిబిరంలో ఆశలు రేపాడు. అనంతరం.. ల్యూక్ వుడ్ ఓవర్లో తొలి బంతికే కీపర్ వెనకాల బౌండరీ రాబట్టిన అత డు.. మూడో బంతిని మిడాఫ్‌లో ఫోర్‌గా మలిచాడు. కానీ, ఆఖరి బంతికి వుడ్ యార్కర్‌కు గుల్షన్ జా బౌల్డయ్యాడు. చివరి ఓవర్లో విజయానికి 10 రన్స్ అవసరమవ్వగా.. రెండో బంతికి సింగిల్ వచ్చింది. మూడో బంతికి కరన్ కేసీ(1 నాటౌట్) సింగిల్ తీశాడు. నాలుగో బంతికి రెండు రన్స్.. ఐదో బంతి యార్కర్ వేశాడు సామ్ కరన్. చివరిబంతికి ఆరు రన్స్ కొట్టాల్సిరాగా.. ఒకే ఒక పరుగు వచ్చింది. నాలుగు రన్స్ తేడాతో బతికిపోయిన ఇంగ్లండ్ గ్రూప్ సీ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలిచింది.

**అర్ధశతకాలతో చెలరేగిన బ్రూక్, బెథెల్**

వాంఖడేలో నేపాల్ బౌలర్లను ఉతికేస్తూ యువకెరటం జాకబ్ బెథెల్(55), కెప్టెన్ హ్యారీ బ్రూక్(53)లు అర్ధ శతకాలతో కదం తొక్కారు. ఓపెనర్లు విఫలమైనా బెథెల్ మెరుపులతో కోలుకున్న జట్టుకు బ్రూక్ వెన్నెముకలా నిలిచాడు. మిడిల్ ఓవర్లలో భారీ షాట్లతో విరుచుకుపడి స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఆఖర్లో విల్ జాక్స్(37 నాటౌట్) నాలుగు సిక్సర్లతో విజృంభించగా నిర్ణీత ఓవర్లలో ఇంగ్లండ్ 184 పరుగులు చేసింది.

## స్పోర్ట్స్

### ఆఫ్ఘనిస్తాన్‌పై న్యూజిలాండ్ ఘన విజయం




టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ ఘనంగా బోణీ కొట్టింది. చెన్నై వేదికగా ఇవాళ (ఫిబ్రవరి 8) ఉదయం జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ 17.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్‌లో గుల్బదిన్ నైబ్ (63) టాప్ స్కోరర్ కాగా.. రహ్మనుల్లా గుర్బాజ్ 27, ఇబ్రహీం జద్రాన్ 10, సెదిఖుల్లా అటల్ 29, దర్విష్ రసూల్ 20, అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 14, మొహమ్మద్ నబీ 10 (నాటౌట్) పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలర్లలో లోకీ ఫెర్గూసన్ 2, రచిన్ రవీంద్ర, మ్యాట్ హెన్రీ, జేకబ్ డఫీ తలో వికెట్ తీశారు.న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో టిమ్ సీఫర్ట్ 65 పరుగులతో సత్తా చాటగా.. గ్లెన్ ఫిలిప్స్ 42, మార్క్ చాప్‌మన్ 28, డారిల్ మిచెల్ 25 (నాటౌట్), మిచెల్ సాంట్నర్ 17 (నాటౌట్), ఫిన్ అలెన్ ఒక పరుగు చేశారు. రచిన్ రవీంద్ర గోల్డెన్ డకౌటయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో ముజీబ్ రహ్మాన్ 2, ఒమర్‌జాయ్, రషీద్ ఖాన్, నబీ తలో వికెట్ తీశారు.



## బరిలోకి దిగుతున్న 'సంక్రాంతి సోగ్గాళ్లు'

'సోగ్గాడే చిన్ని నాయనా' సీక్వెల్‌ను అధికారికంగా అన్నపూర్ణ స్టూడియో ప్రకటించింది. అయితే, పూర్తి క్లారిటీ కాకుండా ఒక పంచ్ డైలాగ్‌తో పోస్ట్ చేశారు. 2016 సంక్రాంతి కానుకగా విడుదలైన 'సోగ్గాడే చిన్ని నాయనా' భారీ హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత 2022 సంక్రాంతికి సీక్వెల్‌గా బంగార్రాజు వచ్చాడు. అయితే, 2027 సంక్రాంతికి మరో సీక్వెల్ రానుందని తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ వెల్లడించింది. వాసివాడి తస్సాదియ్యా అంటూ.. 2027 జనవరి 15న సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్‌గా ఉంటాది కదా అని డేట్ మార్క్ చేసుకోమని పోస్ట్ చేశారు. దర్శకుడు కల్యాణ్‌కృష్ణ కురసాల 'సోగ్గాడే చిన్ని నాయనా' చిత్రంతో తొలి ప్రయత్నంలోనే అందరి దృష్టినీ ఆకర్షించి హిట్ కొట్టడమే కాకుండా బంగార్రాజు సీక్వెల్‌తో మెప్పించాడు. దీంతో ఇదే ప్రాంఛైజీలో మరో సినిమా రానుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ చేసిన పోస్ట్‌తో ఒక క్లారిటీ ఇచ్చేసింది. కల్యాణ్‌కృష్ణ, నాగార్జున కలిసి పార్ట్-3 ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. త్వరలో మరిన్ని విషయాలు వెల్లడించే ఛాన్స్ ఉంది. రాబోయే సంక్రాంతికి సీనియర్ హీరోలు అందరూ పోటీలో ఉన్నారు. చిరంజీవి- బాబీ సినిమాతో పాటు బాలకృష్ణ- గోపీచంద్ మలినేని, వెంకటేశ్- అనిల్ రావిపూడి సినిమాలు రేసులో ఉన్న విషయం తెలిసిందే.

## స్టన్నింగ్ యాక్టింగ్‌తో సినిమాకే హైలెట్‌గా అర్జున్ మహి





ఇష్టంగా సినిమాతో హీరోగా డెబ్యూ ఇచ్చాడు అర్జున్ మహి. ఆ తర్వాత ఎంజాయ్, నువ్వు నేను ఒసేయ్ ఒరేయ్ సినిమాలు చేశాడు. తాజాగా బరాబర్ ప్రేమిస్తా చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చి తన యాక్టింగ్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు అర్జున్ మహి. చంద్రహాస్ హీరోగా వచ్చిన బరాబర్ ప్రేమిస్తా చిత్రంలో హీరోయిన్ సోదరుడి పాత్రలో నటించాడు. చంద్రహాస్, అర్జున్ మహి మధ్య వచ్చే సన్నివేశాలు.. ప్రత్యేకించి యాక్షన్ సన్నివేశాలు సినిమాకే హైలెట్‌గా నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. అర్జున్ మహి యాక్టింగ్‌కు ఓ వైపు ప్రేక్షకులు, మరోవైపు క్రిటిక్స్ నుంచి ప్రశంసలు అందుతున్నాయి. అర్జున్ మహి తన పాత్ర కోసం 15 కిలోలు కూడా పెరిగాడంటే ఎంత పట్టుదలగా పనిచేశాడో అర్థం చేసుకోవచ్చు. డెడికేటెడ్ యాక్టర్‌గా తనను తాను నిరూపించుకునే పనిలో ఉన్న అర్జున్ మహి ప్రస్తుతం లీడ్ యాక్టర్‌గా రెండు సినిమాలు ఓకే చేయగా త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనున్నాయి. మొత్తానికి ఓ వైపు హీరోగా చేస్తూనే.. మరోవైపు పవర్ ఫుల్ కథలు దొరికితే చేసేందుకు రెడీ అంటూ చెప్పకనే చెబుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు.

# భయపెడుతోన్న అమరావతికి ఆహ్వానం ట్రైలర్



ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రీత, శివ కంఠనేని ప్రధాన పాత్రలో వస్తోన్న హారర్ థ్రిల్లర్ మూవీ అమరావతికి ఆహ్వానం. ఈ సినిమాకు జీవీకే దర్శకత్వం వహించారు. ఈ మూవీని కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వరరావు నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ఫిబ్రవరి 13న థియేటర్లలో సందడి చేయనుంది. అమరావతికి ఆహ్వానం ట్రైలర్ చూస్తుంటే హారర్ థ్రిల్లర్ మూవీగానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఏంట్రా ఈ ఊరు మనుషులే కనపడట్లేదు అనే డైలాగ్‌తో ప్రారంభమైంది. ఈ గ్రామంలో జరిగే మిస్టరీ నేపథ్యంలో ఈ సినిమా ఉండనుందని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. ట్రైలర్‌లో సీన్స్ ఆడియన్స్‌ను భయపెట్టేస్తున్నాయి. దెయ్యాల కాన్సెప్ట్‌తోనే ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు.



## అతన్ని పడేయాలని ట్రై చేశాను.. కానీ...: కంగనా రనౌత్

ధురంధర్ సినిమా ఓటీటీలోకి రావడంతో మరోసారి ట్రెండ్ అవుతోంది. అందులో నటించిన అక్షయ్ ఖన్నా మళ్లీ వైరల్ అవుతున్నాడు. ఈ సందర్భంగా అక్షయ్ ఖన్నాపై బాలీవుడ్ నటి కంగనా రనౌత్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఓ వీడియో క్లిప్ అందర్నీ ఎట్రాక్ట్ చేస్తోంది. హీరోయిన్‌గా బాలీవుడ్‌లో టాప్ రేంజ్‌లో కొనసాగిన కంగనా.. బీజేపీలో చేరి హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి ఎంపీగా గెలిచిన విషయం తెలిసిందే. 'ధురంధర్' సినిమా చూసిన వారందరూ సోషల్‌మీడియాలో అతనిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ క్రమంలో కంగనా రనౌత్ పాత ఇంటర్వ్యూ క్లిప్ ఇప్పుడు వైరల్ అవుతుంది. ఈ క్లిప్ 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమానికి సంబంధించింది కావడం విశేషం. 2010లో విడుదలైన నో ప్రాబ్లమ్ మూవీ ప్రమోషన్ సమయంలో ఈ కార్యక్రమం జరిగింది. అందులో అనిల్ కపూర్, సంజయ్ దత్‌లతో పాటు అక్షయ్, కంగనా కూడా కలిసి నటించారు. ఈ వీడియోలో కరణ్ జోహార్ మాట్లాడుతూ ఎవరితోనైనా సరసాలాడటానికి ప్రయత్నించారా అని కంగనాను అడగడంతో ఆమె ఏమాత్రం సంకోచించకుండా.., "అవును అంటూ అక్షయ్ ఖన్నా(ూఎంష్ఞుఎవ ఖష్ఞుఅఖు) పేరును చెప్పారు. 'నేను మొదట అక్షయ్‌తో మాట్లాడ్డానికి ప్రయత్నించాను. ఆ తర్వాత అతడ్ని నిజంగానే పడేయాలని ట్రై చేశాను. కానీ అతడు ఎప్పుడూ నాతో మాట్లాడలేదు. నాతోనే కాదు, అతడు ఎవరితోనూ పెద్దగా మాట్లాడడు.' స్వయంగా కంగనా రనౌత్ ఆ షోలో అక్షయ్ ఖన్నా గురించి చెప్పిన ఈ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ధురంధర్ సినిమాలో అక్షయ్ ఖన్నా పోషించిన రెహ్మాన్ డెకాయిత్ పాత్ర సూపర్ హిట్టయిన సంగతి తెలిసిందే. ఈ సినిమాతో రణ్‌బీర్ సింగ్‌కు ఎంత పేరొచ్చిందో, అక్షయ్ ఖన్నాకు కూడా అంతే పేరొచ్చింది. ఈ సినిమా పార్ట్-2 మార్చి 19న రిలీజ్ అవుతోంది.

## నాగ్...పంపిణీ రంగంలో తొలిస్టార్...ఆ హీరోలే స్ఫూర్తిగా...



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున మరో రంగంలోనూ సత్తా చాటనున్నారు. అగ్రస్థాయి నటుడుగా, చిన్నితెర పై టాప్ హోస్ట్‌గా, నిర్మాత, స్టూడియో అధినేత... వంటి బహుముఖ పాత్రలతో రాణిస్తున్న నాగ్... ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో సినిమా పంపిణీదారుగా కూడా కొత్త పాత్ర పోషించనున్నారు. పరిశ్రమ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఆయన సినీ పంపిణీ రంగంలోకి లాంఛనంగా అడుగుపెట్టారు, రాబోయే సంవత్సరాల్లో తన పంపిణీ సామ్రాజ్యాన్ని గణనీయంగా విస్తరించాలని యోచిస్తున్నారు.

**బాలీవుడ్ బాటలో...**

ప్రస్తుతం తెలుగు హీరోలలో ఎవరూ పంపిణీ రంగంలో లేని పరిస్థితుల్లో.. ఈ రంగంలోకి దిగిన తొలి తెలుగు హీరోగా నాగార్జున నిలవనున్నారు. బాలీవుడ్ లో చూస్తే రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్ మెంట్ పేరిట షారూఖ్‌ఖాన్, అమీర్‌ఖాన్, సల్మాన్‌ఖాన్, అజయ్ దేవగణ్, అక్షయ్ కుమార్, దక్షిణాది హీరోల్లో రాజ్ కమల్ ఫిలింమ్స్ ఇంటర్నేషనల్ పేరిట కమల్ హాసన్, మమ్ముట్టి, మోహన్‌లాల్...వంటివారు పంపిణీ రంగంలో ఉన్నారు. ఈ హీరోలు ముఖ్యంగా బాలీవుడ్ హీరోల స్ఫూర్తితోనే నాగార్జున ఈ నిర్ణయం తీసుకున్నారని అనుకోవచ్చు. తెరపై పాత్రల ఎంపిక విషయంలో మాత్రమే కాదు వాణిజ్య ప్రణాళికల విషయంలోనూ ఎప్పుడూ మిగిలిన వారికంటే ఓ అడుగు ముందే నాగ్ ఉంటారనేది గతంలో ఎన్నోమార్లు రుజువైన విషయం.

**తెలుగు రాష్ట్రాల్లో కార్యాలయాలు...**

అన్నపూర్ణ స్టూడియోస్ ఇప్పటికే హైదరాబాద్‌లో ఒక పంపిణీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది ఇప్పుడు విశాఖపట్నంలో కూడా కొత్త కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది, ఇది రెండు తెలుగు రాష్ట్రాలలో పెద్ద ఎత్తున విస్తరణకు సంకేతంగా చెప్పుకోవచ్చు. దాదాపు 50 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న నిర్మాణ సంస్థ నాగార్జున స్వంతం. ఇప్పుడు ఆయన మరిన్ని సినిమాలను నిర్మించాలని మరోవైపు తన పంపిణీ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయాలని యోచిస్తున్నారని తెలుస్తోంది..ఆర్థికపుష్టి ఉన్న అగ్రహీరోల్లో ఒకరైన నాగార్జున డిస్ట్రిబ్యూషన్ రంగంలోకి అడుగుపెట్టడం ప్రస్తుత అగ్రగామి పంపిణీదారులకు గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,